ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 23 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 225 | పేజీలు: 12 | వెల: రూ.5
RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 'క్యాట్'లో తెలుగోళ్ల సత్తా..

**ఏకంగా వంద శాతం స్కోర్ సాధించిన ముగ్గురు విద్యార్థులు**

దేశంలోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోర్సులు చేసేందుకు అవకాశం కల్పించేందుకు నిర్వహించిన 'కామన్ అడ్మిషన్ టెస్టు (క్యాట్)– 2024 ఫలితాలు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందని పలువురు విద్యార్థులు

మిగతా1 2లో..

## ఇస్రో, ఈసా మధ్య కీలక ఒప్పందం

**ఆక్సియం - 4 మిషన్ కై ఉమ్మడిగా ప్రయోగాలు**

వ్యోమగాముల శిక్షణ, పలు పరిశోధనలకు సంబంధిత కార్యక్రమాలపై సహకారం కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), యూరోపియన్ స్పేస్ ఏజన్సీ (ఈసా) మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం

మిగతా 2లో..

# అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ విద్యార్థులు దాడి

- ఇంటి ఆవరణలోని పూలకుండీల ధ్వంసం
- ఇంటిపైకి టమాటాలు విసిరిన విద్యార్థులు
- న్యాయం చేయాలి, న్యాయం చేయాలి అంటూ నినాదాలు
- ఓయూ విద్యార్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దాడిని ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించండి
- రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ కు సిఎం ఆదేశాలు

హైదరాబాద్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ విద్యార్థులు దాడి చేశారు. ఇంటి ఆవరణలోని పూలకుండీలను కొందరు ధ్వంసం చేశారు. బన్నీ ఇంటిపైకి టమాటాలు విసిరారు. న్యాయం చేయాలి, న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఓయూ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతున్నామని చెప్పారు. ఆదివారం సాయంత్రం సమయంలో ఒక్కసారిగా కొందరు వ్యక్తులు ప్లకార్డులు పట్టుకొని బన్నీ ఇంటి వైపు వచ్చారు. లోపలికి వెళ్లేందుకు గేటు తీయాలని కోరారు. అందుకు అల్లు అర్జున్ ఇంటి సిబ్బంది నిరాకరించారు. దీంతో నినాదాలు చేస్తూ.. గోడపైకి ఎక్కారు. అక్కడి నుంచి ఇంటి ఆవరణలోకి దూకారు. పూల కుండీలను ధ్వంసం చేశారు. ఇంటి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ

మిగతా 2లో..



## ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యం కాదు

- మేము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదు
- సంధ్య థియేటర్ ఘటనపై రాష్ట్ర డీజీపీ జితేందర్
- బౌన్సర్ల తీరుకు సెలబ్రిటీలదే బాధ్యత
- పబ్లిక్‌ను ఎక్కడైనా తోసివేస్తే తాటతీస్తాం
- బౌన్సర్లకు సిపీ ఆనంద్ సీరియస్ వార్నింగ్
- థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది



ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ వ్యాఖ్యానించారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సంధ్య థియేటర్ ఘటనపై స్పందించారు. తాము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని%ా% పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేశారు. ఆయన హీరో కావొచ్చు కానీ క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలని డీజీపీ

మిగతా 2లో..

# "సింగరేడు"కు బువ్వ కరువు!

## రోజు వారి కూలీలుగా మారిన కార్మికన్న

- పూలు అమ్మిన చోటే కట్టెలమ్ముతున్న వైనం
- ఓపెన్ కాస్టులతో ఉపాధి సమాధి
- కారుణ్య నియామాకాలతో కంటి తురుపు!
- కానరాని నూతన గనులు .. ఓసీలపైనే ఆసక్తి
- అధిక ఉత్పత్తే కారణమా!
- ఊసేలేని కొత్త నియామకాలు?
- నేడు సింగరేణి 135వ ఆవిర్భావ దినోత్సవం

**రక్తా మాంసాల స్వేదంతో... భూగర్భంలోని నల్ల బంగారాన్ని వెతికి తీసి... కోట్లాది మందికి వెలుగులు పంచుతున్న సింగ'రేడు'....అనేక సంస్కరణల చట్రంలో నలిగిపోతున్నాడు... నాడు దర్జాగా బతికిన కార్మికన్న నేడు రోజు కూలీగా... రెక్కాడనిదే డొక్కాడని దైన స్థితికి చేరుకున్నాడు.ఓపెన్ కాస్టుల పేరుతో కార్మికుల పొట్టగొడుతున్న విధానంతో... ఇల్లందుతో పాటు సింగరేణి గనులు... చరిత్ర గర్భంలో కలిసిపోయే ప్రమాదం దాపురించింది... సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం..**

ఇల్లందు, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి: బ్రిటిష్ పాలనలో దేశ వ్యాప్తంగా జరిగిన సర్వేలో తొలిసారిగా బొగ్గు నిక్షేపాలను 1986లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియమ్ కింగ్ కనుగొన్నాడు. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి బొగ్గు తవ్వకాలను ప్రారంభించారు. 1921లో వ్యాపార పెరుగుదల కోసం మద్రాసులో కంపెనీ కార్యాలయాన్ని స్థాపించారు. అప్పటివరకు దక్కన్ కంపెనీగా ఉన్న పేరును సింగరేణి కంపెనీ లిమిటెడ్ గా మార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు. సింగరేణి సంస్థ ఆరంభంలో పని చేసే కార్మికులకు డబ్బులకు బదులు జొన్నలు,

మిగతా 2లో..



# ఫార్ములా ఈ-రేస్ కేసులో దర్యాప్తు ముమ్మరం

**కూపీ లాగుతున్న ఈడీ..!**

**తదుపరి చర్యలకు సిద్ధమవుతోన్న ఏసీబీ**

ఫార్ములా ఈరేస్ వ్యవహారం ఏసీబీ చేతుల్లోకి వెళ్లటంతో దర్యాప్తు స్పీడప్ కానుంది. ఆ దిశగా ఏసీబీ అధికారులు అడుగులు వేస్తున్నారు. అవసరమైన కీలక పత్రాలు, సంబంధిత ధ్రువపత్రాలను సేకరించే పనిలో పడింది. ఫార్ములా ఈ ఆపరేషన్స్ కు సంబంధించి పూర్తి సమాచారాన్ని రాబట్టి%ా% తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. ప్రాథమికంగా ఏసీబీ కొన్ని కీలక అంశాలపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. రేస్ నిర్వహణకు ప్రతిపాదనలు ఎలా సిద్ధం చేశారు? నిధులు చెల్లింపు..?

మిగతా 12లో..



## పోలింగ్ సీసీటీవీ ఫుటేజ్‌లు తనిఖీ చేయొద్దు

**అభ్యర్థులపై వీడియో రికార్డింగుల వెల్లడీ నిషేధం**

**పోలింగ్ నిబంధనల్లో ఈసీ కీలక మార్పులు**

**వీడియోలు, వెబ్‌కాస్టింగ్ బహిరంగపరచకుండా చర్యలు**

**వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం**

ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు

మిగతా 12లో..

## ఎన్నికల నిబంధనల్లో మార్పు పారదర్శకత కు విఘాతం

**ఎన్నికల కమిషన్ విశ్వసనీయత కోల్పోయింది**

**మోడీ ప్రభుత్వం ఈసి విశ్వసనీయతని నాశనం చేసింది**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు**

ఎన్నికల కమిషన్ నియమాల్లో మార్పుల చేయడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు. ఎన్నికల్లో పారదర్శకత లేకుండా చేయడానికే ఈ

మిగతా 12లో..

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

- 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్
- ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ అధికారులతో భేటీ
- కీలక రంగాలలో పరస్పర సహకారంపై చర్చ



భారత ప్రధాని నరేంద్ర మోదీకి కువైట్ అత్యున్నత గౌరవం ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్‌ను ప్రదానం చేసింది. ప్రధాని మోదీకి ఇది 20వ అంతర్జాతీయ గౌరవం. ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్ కువైట్ నైట్ హుడ్ ఆర్డర్‌గా భావిస్తారు. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలు, విదేశీ సార్వభౌమాధికారులకు, విదేశీ రాజ కుటుంబాల సభ్యులకు ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది. కువైట్ అమీర్ షేక్ మెషాల్ అల్–అహ్మద్ అల్–జాబర్ అల్–సబాహ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ కువైట్ చేరుకున్నారు. గత 43 ఏళ్లలో కువైట్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అదే సమయంలో, ఈ పర్యటన ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కువైట్ ప్రభుత్వం ఇప్పుడు తన అతిపెద్ద గౌరవం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో ప్రధాని మోదీని సత్కరించింది. కువైట్ తన అత్యున్నత గౌరవం ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్‌ను భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రదానం చేసింది. ప్రధాని మోదీకి ఇది విదేశాలు




# సంపాదకీయం

## దేశాలపై ట్రంప్ ఎదురుదాడి

కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. ఆయనలో బెదిరింపు ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్ధం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు.ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్‌పిపి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది

## ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిన 20వ అంతర్జాతీయ గౌరవం. ముబారక్ అల్ కబీర్ యొక్క గౌరవం కువైట్ నైట్‌హుడ్‌గా పరిగణిస్తారు. ఈ గౌరవాన్ని దేశాధినేతలు, విదేశీ సార్వభౌమాధికారులు, విదేశీ రాజకుటుంబ సభ్యులకు స్నేహానికి చిహ్నంగా ప్రదానం చేస్తారు. ప్రధాని మోదీ కంటే ముందు బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జ్ బుష్ వంటి విదేశీ నేతలకు ఈ గౌరవం దక్కింది. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ క్రౌన్ ప్రిన్స్ సబా అల్-ఖలీద్ అల్-సబాతో సమావేశమయ్యారు. కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. "కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్ సబాతో అద్భుతమైన సమావేశం జరిగింది. రెండు దేశాల మధ్య ఫార్మాస్యూటికల్స్, ఐటి, ఫిన్‌టెక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భద్రత వంటి కీలక రంగాలలో సహకారం గురించి చర్చించారు. సన్నిహితులకు అనుగుణంగా. సంబంధాలు, భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి పెంచామని, రాబోయే కాలంలో రెండు దేశాల మధ్య స్నేహం మరింత పెరుగుతుందని ఆశాభావంతో ఉన్నామని రెండు దేశాల అధినేతలు స్పష్టం చేశారు. దీని తరువాత, భారతదేశం %-% కువైట్ మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. కాగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి. అప్పటి నుంచి భారత్‌తో గల్ఫ్ దేశాల సంబంధాలు మరింత బలపడ్డాయి. ఈ దేశాల నుంచి భారత్‌కు వస్తున్న పెట్టుబడులే ఇందుకు తాజా ఉదాహరణ. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం, గత 10 సంవత్సరాలలో పెట్టుబడి 8 రెట్లు పెరిగింది. గల్ఫ్ సహకార మండలి దేశాల నుండి భారతదేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సెప్టెంబర్ 2013 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య 24.54 బిలియన్ డాటర్లకు పెరిగింది. ఏప్రిల్ 2000 నుంచి సెప్టెంబర్ 2013 మధ్య ఈ దేశాల నుండి 3.046 బిలియన్ డాలర్లతో పోలిస్తే, 8 రెట్లు పెరుగుదల నమోదు చేసుకుంది. గల్ఫ్ కోఆపరేటివ్ కౌన్సిల్దేశాల నుండి భారతదేశానికి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో 89 శాతం గత 10 సంవత్సరాలలో వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇది భారతదేశం %-% గల్ఫ్ ప్రాంతం మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం కువైట్ గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ కి అధ్యక్షత వహిస్తోంది. కాబట్టి ప్రధాని నరేంద్ర మోదీ ఎమిరేట్స్ పర్యటన బహ్రెయిన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్‌లతో భారత్ సత్సంబంధాలు కొనసాగిస్తోంది. శనివారం(డిసెంబర్ 21) మధ్యాహ్నం కువైట్ చేరుకున్న ప్రధాని మోదీ 43 ఏళ్ల తర్వాత గల్ఫ్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా రికార్డు సృష్టించారు. కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారత్‌లో 10 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టిందని, దీంతో ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలపడిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు.సావరిన్ వెల్త్ ఫండ్ అయిన కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భారతదేశంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టిందని, ఇప్పుడు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి పెరుగుతోందని ప్రధాని మోదీ ప్రస్తావించారు. కువైట్ న్యూస్ ఏజెన్సీ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, కువైట్ %-% భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు వర్తక, వాణిజ్యం ముఖ్యమైన స్తంభాలుగా ఉన్నాయని, రెండు దేశాల మధ్య వాణిజ్యం వృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు. వర్తక, వాణిజ్యం మన ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యమైన స్తంభాలుగా ఉన్నాయని ప్రధాన మంత్రి డైరెక్టర్ జనరల్ ఫాత్మా అల్-సలేమ్‌తో అన్నారు. మన ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. భారత్ శక్తి భాగస్వామ్యం ద్వైపాక్షిక వాణిజ్యానికి ప్రత్యేక విలువను ఇస్తున్నట్లు తెలిపారు. కువైట్ భారతదేశానికి ముఖ్యమైన భాగస్వామి, ముడి చమురు సరఫరాలో ఆరవ అతిపెద్ద దేశంగా ఉంది. భారతదేశ ఇంధన అవసరాలలో 3 శాతం తీరుస్తుంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2023-24లో 10.47 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. భారతీయ ఎగుమతులు సంవత్సరానికి 34.7 శాతం పెరుగాయి.

# "సింగరేడు"కు బువ్వ కరువు!

మొదటిపేజీ తరువాయి..

గోధుమలు, బియ్యం, పంచదార తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసేవారు. భూగర్భ గనులలో జరుగుతున్న నిత్య ప్రమాదాలకు భయపడి కార్మికులు పారిపోతుండగా కాపలా పెట్టి మరి పని చేయించే వారు. మృత్యుకుహదాల్లాంటి చీకటి గుహల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీసి దేశానికి వెలుగులు నింపారు. ఈక్రమంలో సంస్కరణల ఫలితంగా సింగరేణిలో యంత్రాల జోరును




పెంచుతూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చారు. నష్టాలు వస్తున్నాయంటూ యాజమాన్యం ఓ పథకం ప్రకారం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూనే మరో వైపు ఓపెన్ కాస్టుల వైపు మొగ్గు చూపింది. ఇల్లందు ఏరియాలో జేకే-1,2,3,4,5, 29 డిప్ గనులను ఒక్కొక్కటిగా మూసి వేస్తూ ఓసి-1,2 లను ఏర్పాటు చేసింది. అనంతరం ఓసి-2 ను సైతం మూసివేశారు. ప్రస్తుతం సుమారుగా 600 లకు పైగా కార్మికులు జేకే-5, కెఓసిలలో పని చేస్తున్నారు. ఈప్రాంతంలో పని చేసే కార్మికులను క్రమశిక్షణ పేరుతో ఇతర ప్రాంతాలకు బదిలీలు చేశారు.

వెరసి తట్టా, చమ్మాస్ లేని సింగరేణిని చూపించడమే లక్ష్యంగా పని చేస్తూ మరోవైపు పట్టణంలోకి దూసుకువచ్చి జేకే-5 ఓసి విస్తరణ పేరుతో ఇల్లందు పట్టణాన్ని కబళించింది. టేకులపల్లి మండలంలో కోయగూడెం ఓసి-1,2 ల ఏర్పాటుతో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకుండానే బలవంతంగా వారి భూములను లాక్కోవడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఈవిధంగా నల్ల బంగారానికి పుట్టినిల్లయిన ఇల్లందు పరిసర ప్రాంతాల్లో ఓసీలను ఏర్పాటు చేసి బొగ్గు నిక్షేపాలను అతి తొందరగా తరలించుకు పోయేందుకు రంగం సిద్ధం చేయడం జరిగింది. దింతో స్థానికులు కూడు, గూడు, గుడ్డ కోల్పోయి భిక్షగాళ్లలా మారే పరిస్థితులు దాపురించాయి. కార్మికులతో నాడు కళకళలాడిన గనులు నేడు వెలవెలబోతున్నాయి. పూలు అమ్మిన చోటే కట్టెలు అమ్మిన చందంగా దర్జాగా బతికిన కార్మికులు నేడు కూలీలుగా మారి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే రెండవ పెద్ద పరిశ్రమగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణిలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రత్యేకంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం గడిపేవారు లక్షలాది మంది ఉన్నారు. భూగర్భ గనుల మూసివేత, ఓసీల ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధిని కార్మికవర్గం కోల్పోతూ వస్తుంది.దీనికి తోడు ఓసీలలో కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ, యాంత్రీకరణ, మస్టర్ల కోత, సమ్మె హక్కు తొలగింపు తదితరాలు ఒకదాని వెంట మరొకటి వేగాన్ని పుంజుకున్నాయి. సంస్థలో లక్ష 17వేల మంది ఉన్న కార్మికులు నేడు దాదాపు 43 వేలకు తగ్గిపోయారు. ఈ సంఖ్యను మరికొంత కుదించేందుకు యాజమాన్యం పథక రచన చేస్తుంది. ఇప్పటికే సివిల్ శాఖతో పాటు భూగర్భ గనులు, వర్క్ షాప్ లను మూసివేస్తూ సివిల్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో కాంట్రాక్టు కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. వందేళ్ళ పోరాటాలు....! సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆది నుండి కార్మిక సంఘాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. కార్మికుల పక్షాన నీతి నిజాయితీగా పనిచేసిన నాటితరం నాయకులు నిర్మించిన పునాదులపై నేటితరం నాయకులు సమస్యలను విస్మరించి స్వలాభం కోసం వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. యాజమాన్యానికి తొత్తులుగా మారిన పలువురు నేతల వ్యవహార శైలి ఫలితంగా నాడు కోట్ల కొట్లాడి సాధించుకున్న అనేక హక్కులు నేడు హరించాయి. కార్మికునికి ప్రాణప్రదమైన వారసత్వ ఉద్యోగాలు కోల్పోగా మరోవైపు విఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరుతో కార్మికులను మెడ పెట్టి బయటకు గెంటి వేస్తున్నారు. విఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరుతో దాదాపు రూ. వేలకోట్లను కార్మికులకు యాజమాన్యం ఇచ్చింది. ఈ డబ్బులతో సుమారుగా 30 భూగర్భ గనులను ఏర్పాటు చేసి లక్ష 25 వేల మంది కార్మికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు జరగడం లేదు. సంస్థలో కార్మికులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కార్మిక సంఘాల నాయకులు స్పందించకపోవడంతో యాజమాన్యం ఏకంగా కూడా డిసి ప్లేన్ లాంటి నల్ల చట్టాలను ప్రయోగించి కార్మికుల సమ్మె హక్కుతో పాటు అనేక హక్కులను హరించి వేస్తున్నది. భూగర్భ గనులతోనే భవిష్యత్తు.... గోదావరి పరివాహక ప్రాంతంలో సుమారు 8775 మిలియన్ టన్నుల బొగ్గు దాదాపు 1100 మీటర్ల నుండి 1600 మీటర్ల లోతున ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వే తేటతెల్లం చేసింది. భూగర్భ గనులలో నష్టాలు వస్తున్నాయనే కుట్రపూరితంగా నెపం మోపి ఓపెన్ కాస్టులను వడివడిగా ఏర్పాటు చేస్తున్నారు. ఓసీలలో కేవలం 100 నుండి 120 మీటర్ల లోతు వరకే బొగ్గును వెలికితీసే అవకాశం ఉంది. అంటే 1600 మీటర్ల లోతున ఉన్న బొగ్గులో కేవలం 10 శాతమే తీస్తుండగా మిగిలిన 90 శాతం బొగ్గు భూమిలోనే సమాధి కానుంది. 8775 మిలియన్ టన్నుల బొగ్గులో 135 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు దాదాపు 1500 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం గమనార్హం. సింగరేణి యాజమాన్యం, పాలకపక్షాలు ఒక పథకం ప్రకారం తెలంగాణ ప్రాంతంలోని ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సహజ మరణానికి గురి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో కోల్పోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపారు.

**వారసత్వ ఉద్యోగాలు...**
**సరే కొత్త నియామకాల సంగతి...**

గత జాతీయ సంఘాలు కార్మిక హక్కుగా ఉన్న వారసత్వ ఉద్యోగాలు పోగొట్టడం జరిగింది. వాటిని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో ప్రవేశపెట్టడం జరిగింది.ఇంతవరకు బతుకో ఉన్నా... సింగరేణి కార్మికుని ఆరోగ్యపరంగా సమస్య ఉంటే తిరిగి ఆ కుటుంబంలో కొడుకు, బిడ్డ, అల్లుడు, అన్న, తమ్ముడికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల కొత్తగా నియామకాలు జరపడం లేదనేది వాస్తవం. సింగరేణి సంస్థల్లో రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉంటుంది. కానీ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు కేంద్రప్రభుత్వం మొగ్గు చూపుతుంటే అధిక వాటా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎందుకు అడ్డుకోలేకపోతుందో అర్థం కాని పరిస్థితి.ఇలా నూతన భూగర్భ గనులు మూసివేస్తూ త్వరితగతిన అధిక ఉత్పత్తి సాధించేలా ఓపెన్ కాస్టులను తీయడంతో పాటు వాటిని సైతం ప్రైవేటీకరణ చేయడం వల్ల రానున్న రోజుల్లో సింగరేణి కార్మికులు కనిపించడం కష్టమే. ఇప్పటికైనా యాజమాన్యం, పాలక ప్రభుత్వాలు చొరవ చూపి నూతన భూగర్భ గనులు ప్రారంభించి ఓపెన్ కాస్ట్ లను పూర్తిగా రద్దు చేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు.




## ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యం కాదు

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. చట్టప్రకారమే తాము యాక్షన్ తీసుకున్నామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పౌరుల భద్రతకు మంచిది కాదన్నారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని స్పష్టం చేశారు. బౌన్సర్లకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పబ్లిక్‌ను ఎక్కడైనా తోసివేస్తే తాటతీస్తామని స్పష్టం చేశారు. బౌన్సర్ల తీరుకు సెలబ్రిటీలదే బాధ్యత అని చెప్పారు. ముఖ్యంగా యూనిఫాంలో ఉన్న పోలీసులను టచ్ చేసినా.. ఆ తర్వాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బౌన్సర్లను సప్లై చేసే ఏజెన్సీలు కూడా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు వీడియో విడుదల చేశారు. బయట తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని అల్లు అర్జున్‌కు చెప్పేందుకు ప్రయత్నించామని.. మేనేజర్ తాను చెప్తా అన్నాడని వెల్లడించారు. దయచేసి థియేటర్ నుంచి వెళ్లిపోండి అని అల్లు అర్జున్‌కు డీసీపీ నేరుగా వెళ్లి చెప్పారని వివరించారు. తొక్కిసలాట విషయం అల్లు అర్జున్ దృష్టికి తీసుకెళ్లానని, మహిళ చనిపోయింది, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని చెప్పానని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ వెల్లడించారు. అప్పుడు సినిమా మొత్తం చూశాకే తాను వెళ్తానని అల్లు అర్జున్ అన్నాడని చెప్పారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్య థియేటర్‌లో పుష్ప2 విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలోనూ చర్చ జరిగింది. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ మాట్లాడిన తర్వాత.. అల్లు అర్జున్ కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.



## అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలు

**సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు**
**అల్లుఅర్జున్‌కు బాసటగా బండి సంజయ్**
**కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనం**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయి**
**కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి**
**సినీ పరిశ్రమకు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు**

అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్ లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటన్నారు. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అన్న బండి సంజయ్%ా% గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందన్నారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ కు అదే గతి పడుతుందని దుయ్యబట్టారు. గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చస్తుంటే ఏనాడైనా పరామర్శించారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీకో న్యాయం ఇతరులకు ఒక న్యాయమా? అని నిలదీశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పలికారు.అల్లు అర్జున్‌ని టార్గెట్ చేయడం సరికాదని ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ప్రేరేపించింది కాదన్న ఆమె.... అనుకోకుండా జరిగిన ఘటన అని చెప్పారు. ఈ కేసులో ఇతరులను అరెస్ట్ చేయకుండా, %ా%11గా ఉన్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడ్డారు. హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని



విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ చేయడం అనేది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? ఇది కాంగ్రెస్ ప్రోత్సాహంతో జరిగిన దాడేనా? అని సందేహం వెలిబుచ్చారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా కిషన్ రెడ్డి పంచుకున్నారు.కాగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన తెలంగాణలో పెనుదుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో సిని పరిశ్రమ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు సినీ పరిశ్రమకు మద్దతుగా నిలుస్తున్నారు.ఘటనపై బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆ ఘటనలో ఓ మహిళ మృతిచెందడం, బాలుడు తీవ్రంగా గాయపడడం బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, సినీ పరిశ్రమ మద్దతుగా ఉండాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ పై కేసుపెట్టి ఇబ్బంది పెడుతున్నారన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ఘోరంగా మాట్లాడారని ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ ప్రముఖులు మళ్లీ చెన్నైకి వెళ్లాలని చర్చించుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 'క్యాట్'లో తెలుగోళ్ల సత్తా..

మొదటిపేజీ తరువాయి..

సత్తా చాటారు. ఏకంగా ముగ్గురు విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. దేశ వ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ స్కోర్ చేయగా.. అందులో ఇద్దరు తెలంగాణ నుంచి, ఒకరు ఆంధ్రప్రదేశ్ నుంచి, ఐదుగురు మహారాష్ట్రకు చెందిన విద్యార్థులున్నారు. మొత్తం 14 మందిలో ఓ అమ్మాయి కూడా ఉన్నారు. ఇక దేశంలో మొత్తం 29 మంది 99.99 పర్సంటైల్ సాధించారు. ఒకరు 99.98 పర్సంటైల్ పొందారు. ఈ 30 మందిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థు ఉన్నారు. ఈ మేరకు పరీక్ష నిర్వహించిన ఐఐఎం కోల్‌కతా ర్యాంకర్ల వివరాలను వెల్లడించింది. ప్రస్తుతానికి ఐఐఎం కోల్‌కతా టాపర్ల పేర్లను విడుదల చేయలేదు. దీంతో వారి వివరాలు తెలియరాలేదు. 100 పర్సంటైల్ పొందిన 14 మందిలో 13 మంది, 99.99 పర్సంటైల్ సాధించిన 29 మందిలో 28 మంది, 99.98 పర్సంటైల్ పొందిన 30 మందిలో 22 మంది ఇంజినీరింగ్ విద్యార్థులే కావడం మరో విశేషం. కాగా నవంబరు 24వ తేదీన క్యాట్ పరీక్ష నిర్వహించగా.. దేశ వ్యాప్తంగా సుమారు 2.93 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఇందులో వచ్చిన స్కోర్ ఆధారంగా ఐఐఎంలు ఇంటర్వ్యూ నిర్వహించి సీట్లు కేటాయిస్తాయి. క్యాట్ స్కోర్ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న 21 ఐఐఎంలలో సీట్లు కేటాయిస్తారు. ఇవే కాకుండా మరో 86 ఇతర సంస్థలు కూడా ఈ ర్యాంకు ఆధారంగా సీట్లను భర్తీ చేస్తాయి.

## ఇస్రో, ఈసా మధ్య కీలక ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

(ఎంఓయూ) పై ఇస్రో చీఫ్ సోమనాథ్, ఈఎస్ఏ (ఈసా) డైరెక్టర్ జోసెఫ్ అప్బ్ బాచెర్ సంతకాలు చేశారు. రెండు సంస్థలు మానవ అన్వేషణ, పరిశోధనల్లో సహకరిస్తాయని ఇస్రో ప్రకటనలో పేర్కొంది. వ్యోమగామి శిక్షణ, ప్రయోగాలు, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఈసా సౌకర్యాల వినియోగం, మానవ, బయో మెడికల్ పరిశోధన ప్రయోగాల అమలు, అలాగే విద్య, ప్రజా అవగాహన కార్యకలాపాలు కలిసి పని చేస్తాయని ఇస్రో వెల్లడించింది. అక్సియం - 4 మిషన్‌లో ఇస్రో గగన్‌యాన్, ఈసా వ్యోమగాములు ఉన్నారని ప్రకటనలో తెలిపింది.

ఈ మిషన్‌లో భారత శాస్త్రవేత్తలు చేసిన కొన్ని ఆవిష్కరణలను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉపయోగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో మానవ రహిత స్పేస్ ఫ్లైట్‌కి రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసిందని సోమనాథ్ తెలిపారు. ఈ ఒప్పందం రెండింటి మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆక్సియం - 4 మిషన్ కోసం ఉమ్మడి పని పురోగతిపై ఇస్రో, ఈసా చీఫ్‌లు సంతృప్తి వ్యక్తం చేశారు.

## అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ విద్యార్థులు దాడి

మొదటిపేజీ తరువాయి..

ఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.అల్లు అర్జున్ ఇంటిపై దాడి నేపథ్యంలో పిల్లలను అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ ఇంటికి తరలించారు. తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు ప్లకార్డులు పట్టుకుని అల్లు అర్జున్ ఇంటిపై దాడికి దిగారు. ఈ ఘటనలో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానని ట్వీట్ పెట్టారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ ను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

. ఈ దాడిపై అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ స్పందించారు. దాటి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. అందరూ సంయమనం పాటించాలన్నారు. "మా ఇంటి బయట జరిగిందంతా అందరూ చూశారు. కానీ ప్రస్తుతం మేం సంయమనం పాటించాల్సిన సమయం. మేము దేనికీ రియాక్ట్ అవ్వకూడదు. పోలీసులు వచ్చి ఆందోళనకారులను తీసుకెళ్లారు. వారిపై కేసు పెట్టారు. ఇక్కడికి ఎవరైనా గొడవ చేయడానికి వస్తే, వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు. కనుక ఇటువంటివి ఎవరూ ఎంకరేజ్ చేయకూడదు. మేము దాడిపై రియాక్ట్ అవ్వడం కానీ, మీడియా వారు వచ్చారు కాబట్టి ఏమైనా మాట్లాడడం జరగదు. మేము ఇప్పుడు సంయమనం పాటించాల్సిన సమయం. అదే చేస్తూన్నాం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఈ ఘటనపై మేం స్పందించం. ఎవరూ తొందరపడి ఎలాంటి చర్యలకు దిగవద్దు"- అని అల్లు అరవింద్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగాఎమ్మెల్సి దండే విఠల్ గారి జన్మదిన వేడుకలు..

బెజ్జూరు డిసెంబర్ 22(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో బాగుండాలని రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజకార్యక్రమాలు




నిర్వహించారుఅనంతరం ప్రభుత్వ హాస్పటల్లోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మరియు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్,సామల రాజన్న,ఎల్కారి రమేష్,రంగు సురేష్ గౌడ్,గుమ్ముల శ్రీనివాస్,మెరుగు రమేష్,మిర్యాల పెంటన్న,గౌత్రే శంకర్,శైలేష్,కుమ్మరి పోశం,శ్రవణ్,మహీర్ అలీ,నజీర్,రాకేష్ విఠల్ అన్న యువసేన సభ్యులు తదితరులు .

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ఎజెండాగా సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలు

### జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాలు విడుదల

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)
మంచిర్యాల పట్టణంలోని చార్వాక హాల్ నందు ఆదివారం రోజున సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్బంగా సంకె రవి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.తెలంగాణ ఏర్పడి దశాబ్దాల కాలం గడిచిన ప్రజలు సమస్యలు మాత్రం తిరడం లేదు. కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది.కూలీలు, అసంఘటితరంగా కార్మికుల బతుకులు దయానియంగా ఉన్నాయి.మంచిర్యాల జిల్లాలో ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ ,స్కిం వర్కర్లు, అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుంది. అదేవిధంగా ఆదివాసి గిరిజన పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, చెన్నూరు లో ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు ఏపించడం , ఆ గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని , కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను చాలా వేగవంతంగా అమలుచేస్తుంది.కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుంది.పెట్రోల్ డీజిల్ గ్యాస్ రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి బతకలేని దుర్భర స్థితిలోకి ప్రజలను నెట్టివేస్తుంది.
ప్రజల అసంతృప్తి తమకు వ్యతిరేకంగా మారకుండా మతోన్మాదాన్ని, కులోన్మాదాన్ని రెచ్చగొడుతుంది.కేంద్రంలో బిజెపి అధికారరంలోకి వచ్చాక దళితులు ఆదివాసీలు మహిళలు మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయి. అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి సిపిఎం నడుపుతుంది.ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్ని దెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరాడుతుంది.లౌకిక ప్రజాస్వామ్య భారతం కోసం పాటుపడుతుంది.దేశ రాష్ట్ర ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యలను చర్చించి రాబోయే కాలంలో నిర్వహించబోయే ఉద్యమాలు పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నది. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలవనున్న ఈ మహాసభలను జయప్రదం చేయడానికి విరాళాలు సహాయ



సహకారాలు అందివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గోమాస ప్రకాష్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్, కె.ప్రేమ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు దాసరి రాజేశ్వరి,అరిగేల మహేష్, దుర్కే మోహన్, పాయిరాల రాములు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం లో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరు చెప్పుకోని శాశ్వత గుప్తాదాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్





మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 302వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి,యం డి యుసుఫ్,మేడిపల్లి రమేష్,పోతుగంటి భరత్ రుషి,యం డి ముస్తాఫా,చెందుపట్ల లింగమూర్తి, కెశబొయిన రఘు, పాల్గొన్నారు.

## కాకా సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆలు బిర్యాని ప్యాకెట్లు పంపిణీ

బెల్లంపల్లి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో కాకా సేవా సమితి వ్యవస్థాపక




అధ్యక్షులు కాసర్ల యాదగిరి ఆధ్వర్యంలో కాక 10 వ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు ఆలు బిర్యాని ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది కాకా సేవాసమితి ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా కాక సేవా సమితి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది తెలంగాణ ముద్దుబిడ్డ కాక నిజమైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాల కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాలను చక్రం తిప్పిన మహా ఘనుడు నిరుపేదలకు 75 వేల ఇల్లు హైదరాబాదులో వేయించి గుడిసెల వెంకటస్వామిగా పేరు తెచ్చుకున్నారు సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానం తీసుకువచ్చింది కాక వెంకటస్వామి వారి ఆశయాలు కొనసాగిస్తాం ఈ కార్యక్రమంలో సబ్బాని రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్సిటీ పాత విద్యార్థుల ఫీజు చెల్లింపునకు అవకాశం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకాంబరం**

బెల్లంపల్లి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2015, 2016 లేదా అంతకు ముందు అడ్మిషన్ తీసుకున్న మరియు పరీక్షలో ఫెయిల్ అయిన పూర్వ నాన్ సెమిస్టర్ విద్యార్థులు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజును ఈనెల 30వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా చెల్లించాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ ఏకాంబరం ఒక ప్రకటనలో తెలిపారు. 500 రూపాయల అపరాధ రుసుముతో జనవరి 4వ తేదీ వరకు చెల్లించవచ్చని సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజును అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కోఆర్డినేటర్ గారిని సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కడెం,డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)
మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్ర ధానకార్యదర్శి కే రాధ డిమాండ్ చేశారు. ఆదివారం కడెం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తు న్న కార్మికులసమ్మె శిబిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు.
ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారని, అప్పులు చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని ని ర్వహిస్తుంటే, కార్మికులకు సకా లంలో ప్రభుత్వం బిల్లులు, వేత నాలు ఇవ్వక ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వేత నాలు విడుదల చేసి



కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల మధ్యా హ్న భోజన కార్మికుల సంఘం నాయకులు, కార్మికులు పాల్గొ న్నారు.

## స్వర్ణ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి )
సారంగాపూర్ మండలం స్వర్ణ ప్రాజెక్టు ద్వారా దిగువ



ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆయకట్టు రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు రైతులు, నీటిపారుదల శాఖ అధికారులు



తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

బెల్లంపల్లి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి ఎసిపి ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు.పట్టణంలోని స్థానిక ఎఎంసీ క్రీడామైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి.మందమరి వారియర్స్,బెల్లంపల్లి టౌన్ హంటర్స్,తాండూరు పాంథర్స్,బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్టు తాండూరు పాంథర్స్ జట్లు ఫైనల్ లో తలపడగా తాండూరు పాంథర్స్ జట్టు విజేతగా నిలిచింది.ఈ పోటీలలో గెలుపొందిన





ఇరుజట్లకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎంతో శ్రమకోర్చి విధులు నిర్వహిస్తుంటారని అలాంటి వారికి ఈ క్రీడా పోటీల ద్వారా మానసికోల్లాసం,శరీర ధారుఢ్యం పెంపొందుతుందని ఎసిపి అన్నారు.క్రీడా మైదానంలో నాలుగు జట్ల పోలీసు అధికారులు,సిబ్బంది క్రికెట్ పోటీల ద్వారా ఆటవిడుపు పొందారు.ఈ కార్యక్రమంలో సిఐలు అఫ్జలుద్దిన్, కుమారస్వామి ,శశిధర్ రెడ్డి,దేవయ్య సబ్ డివిజన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమాయక మైనర్ బాలిక కి డ్నాప్

- గదిలో బంధించి అత్యాచారం
- నిందితుడు యువకుని ఇంటి పై, నిందితుడిపై బాధితురాలి కుటుంబీకుల రాళ్ల దాడి
- అపస్మారక స్థితిలోనిందితుడు
- పోలీసుల రంగ ప్రవేశం
- నిందితుడి ని ఆసుపత్రికి తర లింపు
- కోపోద్రిక్తులైన బాలిక కుటుంబీ కులు
- నిందితుడి ఇల్లు దగ్ధం- పోలీసు వాహనం ధ్వంసం
- ఇచ్చోడ సి ఐ, ఎస్ ఐ కి గా యాలు
- రిమ్స్ ఆసుపత్రికి తరలించిన స్థానికులు
- గుడిహత్నూర్ లో ఉద్రిక్తం
- పోలీసు బలగాల మోహరింపు
- ఇద్దరు డిఎస్పీలు ఐదుగురు సి ఐలు 70 మంది పోలీసుల అ ప్రమత్తం
- భారీగా పోలీసుల మోహరింపు
- గుడి హత్నూర్ లో 144 సెక్షన్
- నిందితుడు పై పోక్సో ఎస్సీ ఎస్టీ కేసును నమోదు
- పోలీసుల అప్రమత్తతతో సద్దు మణిగిన పరిస్థితి

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూ ర్ మండల కేంద్రంలో ఓ మైనర్ బాలికను అదే కాలనీకి చెందిన యువకుడు కిడ్నాప్ చేసి తన గదిలో బంధించి అత్యాచారం జరిపిన ఘటన ఉద్రిక్తతకు దా



రితీసింది. ఓ అమాయక మతి స్థిమితం లేని మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఓ యు వకుడు మాయ మాటలతో లో బరుచుకొని తన ఇంట్లో బం ధించి అత్యాచారానికి ఒడిగట్టాడు. పొలం పనులకు వెళ్లిన బాధితురాలి తల్లిదండ్రులు బాలిక కోసం గాలించగా కనిపించ కపోవడంతో ఆ ప్రాంతంలో ఆ రా తీశారు. యువకుని ఇంటి వద్ద ఇంట్లో చూడగా బంధించి ఉండడానికి గమనించిన బాధి తరాలు కుటుంబీకులు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చే శారు. అనంతరం బాధితుడు ఇంటిపై దాడి చేసి నిందితుడిని తీవ్రంగా చితకబాదారు. నింది తుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఈ విషయం తె లుసుకున్న పోలీసులు అంత లోనే రంగ ప్రవేశం చేయడంతో నిందితుడని పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా తమకు అప్ప గించాలని డిమాండ్ చేస్తూ బాధితురాలి కుటుంబ సభ్యులు, భందువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసులపై నిందితుడు ఇంటిపై రాళ్ల వర్షం కురిపించారు. దీంతో ఉద్రిక్త వా తావరణం నెలకొంది. ఈ ఘట నలో ఇచ్చోడకు చెందిన సీఐ ఎస్ఐలకు తీవ్ర గాయాలయ్యా యి.దీంతో వెంటనే పోలీసులు నిందితుడుతో పాటు గాయాల పాలైన సిఐ,ఎస్ఐ లను ఆది లాబాద్ రిమ్స్ కు తరలించా రు. ఇంతటితో ఆగకుండా బా ధితురాలు ఈ కుటుంబ సభ్యు లు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి నిందితుడు ఇల్లును దగ్ధం చేశారు. దీంతో పెద్ద ఎత్తున గు డిహత్నూర్ లో ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. రాత్రంతా ఉద్రి క్త



వాతావరణం మధ్యనే గుడి హత్నూర్ లో గడిచి పోయింది. దీంతో పోలీసులు పెద్ద ఎత్తున బలగాలను మోహరించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు డిఎస్పీలు ఐదుగురు సిఐలు ఎస్సైలతో 70 మంది పోలీసులతో పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమల్లోకి తీసుకువచ్చి భారీ ఎత్తున గస్తీ ముమ్మరం చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడం వ ల్ల పరిస్థితి సద్దుమణిగింది. బాధితురాలిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స ని ర్వహిస్తున్నారు. నిందితుడు అపస్మారక స్థితిలో ఉండడం వల్ల



ఆయనను ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ కు తర లించారు. శనివారం రాత్రి జరి గిన ఈ ఘటన ఆదివారం సా యంత్రం వరకు పూర్తిగా సద్దు మణిగింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి అప్ర మత్త కావడం వల్ల పరిస్థితి సద్దుమణిగింది. నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. నిం దితుడు పై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చే శారు.

### గుడిహత్నూర్ బాధిత బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

శనివారం రాత్రి గుడిహత్నూర్ మండల కేంద్రంలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం సంఘటన తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆది వారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి కి చేరుకొని రిమ్స్ లో చికి త్స పొందు తున్న బాలిక తల్లి దండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహా యం అందజేశారు.

## కొండగుర్ల అన్నయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత,తెలంగాణ రాష్ట్రం కోసం పాటు పడిన భీష్ముడు,గొప్పమానవతావాది,పేద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన మహా నేత స్వర్గీయ గడ్డం. కాకా వెంకటస్వామి 10 వ వర్ధంతి ని పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణం లోని కాంటా చౌరస్తా లో కొండగుర్ల అన్నయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో





కొండగుర్ల అన్నయ్య ఫౌండేషన్ అధ్యక్షులు బెల్లంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు ,నేతకాని రాష్ట్ర నాయకుడు కొండగుర్ల వేద ప్రకాశ్ నేత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ముఖ్య అతిథులు గా మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాస్, బుకాల రంజిత్ కుమార్ (మాజి మంచెరియల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ) పీక లక్ష్మణ్,ఎండీ ఏజాస్ పాషా, గద్దల కుమార్,ఎండీ అంజద్ పాషా, ఎండీ ఖజా,కుమ్మరి శ్రీనివాస్, ఎండీ రహేమాత్ అన్ని వర్గాల ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కొండగుర్ల అన్నయ్య ఫౌండేషన్ సభ్యులు,వేద ప్రకాశ్ నేత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్

నార్నూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి ):
హైదరాబాద్ శామీర్ పేటలోని సప్తా కన్వెంక్షన్ హల్ లో జరిగిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కుమారుడు సాయినాథ్ వివాహ వేడుకల్లో ఆదివారం ఉమ్మడి అదిలాబాద్ దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ కలిసి జాదవ్ రాజేందర్ పవన్ గజానంద్ రామోజి హాజరైయ్యారు..ఈ సందర్బంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీశైలం జలాశయంలో కృష్ణమ్మ తగ్గుముఖం

**-ప్రస్తుతం ఎనిమిది 860 అడుగుల నీటిమట్టం**

**-మిషన్ భగీరథ,సాగునీటికి వినియోగం**

**-30 రోజుల కనిష్ఠ స్థాయికి నీటి నిల్వలు**

**-1.80 లక్షల ఎకరాలకు కొనసాగుతున్న సాగునీరు**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి,గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి నెల రోజుల కనిష్ఠ స్థాయికి నీటిమట్టం చేరుకుంది.జనవరి నెలలో ఉండే స్థాయి డిసెంబర్ నెల లోనే శ్రీశైలం బ్యాక్ వాటర్ తగ్గిపోయిందని అధికారులు చెబుతున్నారు. రాయలసీమలోని సాగు,తాగునీటి ప్రాజెక్టులకు విరివిగా నీటిని తరలిస్తుండడంతో పాటు శ్రీశైలం జలాశయంలో విద్యుత్ ఉత్పత్తి,కేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా నీటి ఎత్తిపోతలు చేపట్టడంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం రోజురోజుకు తగ్గు ముఖం పట్టింది.కేఎల్ఐ ప్రాజెక్ట్ ద్వారా 40 టీఎం సీ ల నీటిని ఎత్తిపోసుకునేందుకు కె.ఆర్.ఎం.బి అనుమతులు ఉన్నా ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 23 డిఎంసిల నీటిని మాత్రమే ఎత్తిపోశారు.ప్రాజెక్టులోని మూడు మోటార్ల ద్వారా ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. రోజు 2,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. మరో 17 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ,చాలినన్నీ రిజర్వాయర్లు మనకు లేకపోవడంతో నీటి ఎత్తిపోతలు ఆశించినస్థాయి లో జరగడం లేదు.

## జిల్లాలో రిజర్వాయర్ల కొరత

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పాటు వనపర్తి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిర్మించిన కేఎల్ఐ ప్రాజెక్టు కింద నాలుగు రిజర్వాయర్లు ఉన్నాయి.వీటిలో నీటి నిల్వ సామర్థ్యం కేవలం 4 టిఎంసిలు మాత్రమే ఉండడంతో రిజర్వాయర్ల సామర్థ్యం తక్కువగా ఉన్నందున నియోజకవర్గం లోని చెరువులకు, కుంటలకు కృష్ణానది నీటిని కల్వల ద్వారా నీటిని మళ్ళిస్తున్నారు.అయితే పూర్తిస్థాయిలో నీటి కేటాయింపులను వినిగించుకోవాలన్నా,వేసవిలో నీటి కష్టాలు రాకుండా ఉండాలన్న అదనపు రిజర్వాయర్లు నిర్మాణమే పరిష్కారమని సాగునీటి నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా శ్రీశైలం బ్యాక్ వాటర్ ఫుల్ గేజ్ 885 అడుగులు కాగా ఆగస్టు నెలలో వరదలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ నెల ఆఖరు నాటికి శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయిలో నిండింది.వరదల సమయంనుంచే ప్రాజెక్టులో ఎత్తిపోతలు చేపట్టడం జరిగింది. సాగునీటి అవసరాలతో పాటు మిషన్ భగీరథ నిర్వహణ కోసం రోజు 0.2 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నారు.ప్రస్తుతం శ్రీశైల జలాశయంలో 860 అడుగుల ఎత్తులో నీటి నిలువ ఉండగా 825 అడుగుల వరకు కే ఎల్ ఐ ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉంది.అయితే గతంలో కంటే ఈ సారి వేగంగా బ్యాక్ వాటర్ నీటిమట్టం తగ్గింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పోతిరెడ్డిపాడు,హంద్రీనీవా,ముచ్చుమర్రి,మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్ణీత మొత్తం కంటే ఎక్కువ స్థాయిలో నీరు ఎత్తిపోయడమే ఇందుకు ప్రధాన కారణం.

## రిజర్వాయర్లు నిండుగా ఉన్నాయి

-మిషన్ భగీరత డి ఈ ఈ

కే ఎల్ ఐ ప్రాజెక్టు పరిధి లోని రిజర్వాయర్లు, చెరువులు నిండుగా ఉన్నాయని ఎల్లూరు రిజర్వాయర్ ద్వారా మిషన్ భగీరథ పథకానికి పూర్తి స్థాయిలో నీళ్లు అందిస్తున్నామని రిజర్వాయర్లో నీళ్లు తగ్గిన



వెంటనే మోటర్లను ప్రారంభించి రిజర్వాయర్లకు నీటిని ఎత్తిపోస్తున్నామని,ఈ ఏడాది ఇప్పటివరకు 23 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం జరిగిందని, ప్రస్తుతం ఎల్లూరు లిస్టులో మూడు మోటార్లు మాత్రమే పనిచేస్తున్నాయని మిగతా రెండింటికి మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని,బ్యాక్ వాటర్ నీటి నిల్వల పై రెగ్యులర్ గా ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేస్తున్నామని మిషన్ భగీరథ డి ఈ ఈ తెలుపుతున్నారు. మార్చి చివరివరకు సాగునీరు విడుదల

-నీటి పారుదల శాఖ ఎస్.ఈ సత్యనారాయణ


కే ఎల్ ఐ ప్రాజెక్టు ద్వారా 1.80 ఎకరాలకు చివరి వరకు సాగు నీరు కొనసాగుతుందని,శ్రీశైలం జలషాయం నీటి లభ్యతకు లోబడి నీటిని అందిస్తున్నట్లు హైదరాబాద్ లో జరిగిన %ాజ×బౌావీ% సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు నీటి పారుదల శాఖ ఎస్ ఈ సత్యనారాయణ తెలిపారు.

# బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న బి జె.పి. నాయకులు

**కృష్ణ మండల పరిధిలోని బూతు కమిటీ నిర్వహించారు**

**గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి నాయకులు.**

కృష్ణ ) మండల్ ప్రతినిధి డిసెంబర్: 22 ప్రజాజ్యోతి పరిధిలోని కుసుమర్తి, ఐనపూర్, ఖాన్ దొడ్డి గ్రామల్లో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్ష, జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో బూత్ కమిటీ లు వేయడం జరిగింది. కుసుమర్తి అధ్యక్షులు గా పార్వత్ రెడ్డి, సెక్రటరీ గా నాగరాజ్, అయినపూర్ అధ్యక్షుడు గా ఉప్పరి నర్సింహా, సెక్రటరీ గా మంజు స్వామీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రతి కార్యకర్త



కలిసికట్టుగా బూత్ స్థాయిలో పనిచేసే పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందాలని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వాన్ని కొనియాడారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు జి బస్వరాజ్, అర్ శరణు, జెర్మాల్ నాగప్ప, మాత్రేప్ప, శంకరయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డు అందుకున్న లయన్ తెప్ప శీనివాస్

**-అభినందించిన లయన్స్ క్లబ్ సభ్యులు**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోత)

లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ తెప్ప శీనివాస్ ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డును అందుకున్నారు.ఈనెల 19 నుండి 21 వరకు అత్యంత ప్రతిష్మాత్మకమైన అంతర్జాతీయ సౌకర్యాలు గల హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో 12 దేశాల లయన్స్ సభ్యులు పాల్గొన్న "ఇసమే శిబిరాన్ని"తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ శర్మ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ లయన్స్ క్లబ్ ఇంటర్ నే షనల్ ప్రెసిడెంట్ ఫాబ్రిసియో ఓలివేరా ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్ సేవలు విస్తరింప చేయాలని లయన్స్ క్లబ్ లో సభ్యులను పెంచి వారి ద్వారా సమాజానికి అనేక సేవలు అందించాలని కోరారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా లయన్ తెప్ప శ్రీనివాస్ అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను శిబిరాన్ని విజయవంతం చేసి మరెన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా ఉంటున్నందుకుగాను ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డును అందుకున్నారని అన్నారు.లయన్ తెప్ప శ్రీనివాస్ తోపాటు లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ, డిస్టిక్ చైర్మన్ హకీమ్ విశ్వప్రసాద్ అప్రియేషన్ అవార్డు అందుకోవడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో 1000 మంది అనాధ బాలలకు విలువైన నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది.అవార్డు అందుకున్న తెప్ప శీనివాస్, సూరంపల్లి రాధాకృష్ణ, హకీమ్ విశ్వప్రసాద్ లను



సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో %ాజఖీ×% చైర్పర్సన్ పట్టి హిల్, ఇంటర్నేషనల్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఏ.పీ.సింగ్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు,పి. ఐ. డి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఉపాధ్యాయ బృందం

జడ్చర్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

ప్రపంచ ధ్యానం దినోత్సవ సందర్భంగా హాబిల్డ్ మరియు వరల్డ్ రికార్డ్ యూనియన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ రికార్డ్ మెడిటేషన్ ఈవెంట్ ఆన్లైన్ లో జడ్చర్ల నియోజకవర్గ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయులు తాహెర్ ఎస్ ఏ (హిందీ) రవికుమార్ పిడీ పాల్గొని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి 2,87,711 మందితో మెడిటేషన్ చేసి ప్రపంచా రికార్డు సృష్టించిన ఆ కార్యక్రమంలో భాగస్వామ్యమైనందున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు. హైబిల్డ్ సంస్థ ఐఐటి పూర్వ విద్యార్థులు సౌరభ్ బోత్రా, త్రిషాలాబోత్రా మరియు అన్షుల్ అగర్వాల్ మార్చి 2020 మహారాష్ట్ర నాగపూర్ లో స్థాపించారు. సంస్థ ముఖ్య ఉద్దేశం రోజువారి జీవితంలో మానసిక


Habuild
WORLD RECORDS UNION
WORLD RECORD
CERTIFICATE
This certificate is proudly awarded to
TAHER SA HINDI ZPHS KODGAL
for participating in the World Record for "Largest Attendance in a Virtual Meditation Class" on World Meditation Day with Habuild.
Your dedication to a healthier lifestyle is commendable and inspiring.
Date: 21-12-2024
Place: MAHABUBNAGAR

మరియు శారీరిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం గ్లోబుల్ ఇనిషియేటివ్ లో భాగస్వామ్యమవడం ద్వారా సమాజంలో ఐక్యత మరియు సామూహికత పెంపొందుతుంది.ఈ సర్టిఫికేట్ గౌరవం మరియు సాధన యొక్క ప్రతీకగా నిలుస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్లైన్ ధ్యానం తరగతిలో పాల్గొన్నందుకు ఇది ప్రాముఖ్యతను సూచిస్తుంది. రోజువారీ జీవితంలో మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ధ్యాన ప్రాధాన్యతను ఈ సర్టిఫికేట్ ప్రదర్శిస్తుంది. గ్లోబల్ ఇనిషియేటివ్లో భాగస్వామ్యమవడం ద్వారా ఐక్యత మరియు సామూహికతకు చిహ్నంగా నిలుస్తుంది, ఇది స్వీకర్తతో పాటు ఇతరులను కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రేరేపిస్తుంది. అంతేకాకుండా, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలను కొనసాగించమని ప్రోత్సహిస్తుంది. సమిష్టిగా, ఈ సర్టిఫికేట్ వ్యక్తిగత కృషిని సత్కరించడంతో పాటు, సమతుల్యమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని సాగించేందుకు ఉత్తేజాన్ని అందిస్తుంది. అభినందనలు తెలియజేసిన ఉపాధ్యాయ బృందం షాహినాపర్వీన్ కృష్ణయ్య అమరేందర్ రెడ్డి ఉమాదేవి శశిధర్ స్లీవా రెడ్డి అనసూయ అబ్దుల్ బారి కర్ణాకర్ శరణప్ప గోవర్ధన్ శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ కృష్ణ మదన్ మరియు గ్రామస్తులు

# మద్దూర్ లో సిలిండర్ పేలి ఒకరి మృతి

**అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిండు ప్రాణాలు బలి**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్22: మాట్లాడుతూ వ్యాపార సిలిండర్ లను తెచ్చి వాటి నుండి ఇతర సిలిండర్ లు నింపి అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. సీఎం సొంత నియోజకవర్గం లో ఇలాంటి ఘటన







నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో రాత్రి ఒంటిగంట ప్రాంతంలో హెచ్.పీ గ్యాస్ గోధుములో సిలిండర్ పేలిన ఘటనాలో నిండు ప్రాణం బలి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పరిస్థితి ఉంది ఇట్టి ఘటన జరిగిన గోదౌన్ ను జిల్లా సీపీఎం బృందం సందర్శించి నిజానిజాలు పరిశీంచారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ అంజిలయ్య గౌడ్ ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమ అర్జనకు అలవాటు పడ్డ వ్యాపారుల మీద జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణ లోపం కారణంగానే నిరుద్యోగ అమాయక యువకులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద హత్య యత్నం కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలకు అవకాశం ఇచ్చిన సంబంధిత జరగడం పట్ల సీఎం స్పందించాలని కోరారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ వ్యాపారాలు అరికట్టాలని ఘటనలో చనిపోయిన నరేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గాయపడ్డ వారికీ మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో జిల్లా నాయకులు మహేష్ కుమార్ గౌడ్,బాలప్పు, మహమూద్ అలీ హన్మంతు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కబడ్డీ జట్టుకు జిల్లా విద్యార్థిని ఎంపిక

నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా జూనియర్ మహిళా కబడ్డి జట్టుకు జిల్లా విద్యార్థిని వి. సంతోష ఎంపిక పట్ల విశ్వశాంతి హై స్కూల్ చారకొండ కరస్పాండెంట్ వల్లభనేని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. కల్వకుర్తి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికలో చరకొండ లో 10వ,



తరగతిచుదువుతున్న వి. సంతోష ఎన్నిక అయ్యిందని ఈనెల 23 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిని పరామర్శించిన ఉపేందర్ రెడ్డి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

గత శుక్రవారం నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగి రెడ్డి మరణించడంతో ఆదివారం ఖమ్మం జిల్లా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నేరెళ్లపల్లి గ్రామంలో మర్రి జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లి జంగిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై కార్డెన్ సెర్చ్ ఏఎస్పి రాములు

**జడ్చర్ల పాత బజార్ లో గార్డెన్ సెర్చ్**

**పత్రాలు సరిగా లేని 33 ద్విచక్రవాహనాలు ఒక ఆటో ఒక కారు స్వాధీనం**

**అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి**

జడ్చర్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

శాంతిభద్రతల పరిరక్షణ కే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలు ప్రజల అపోహలకోకుండా వాస్తవాలను పోలీసులకు తెలియజేయాలని ఏఎస్పీ రాములు అన్నారు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జడ్చర్ల కార్డులను పరిశీలించారు ఇందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకొని సైబర్ నేరాల పట్ల కాలనీవాసులకు అవగాహన కల్పించారు పోలీసులు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలోని ఇంటి యజమానుల వాహనాలకు చెందిన అనుమతి పత్రాలను వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ యాప్ లకు ఆకర్షితులై యువత మరింత పెడదారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు. కొత్తగా ఇళ్లలో అద్దెకు వచ్చేవారి పూర్తి ఆధారాలను తీసుకున్న తర్వాతే వారికి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని





పట్టణంలోని పాత బజార్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు ఇందులో ఏఎస్పి రాములతో పాటు డిఎస్పి రమణారెడ్డి నలుగురు సిఐలు 20 మంది ఎస్సైలు మొత్తం 100 మంది పోలీస్ సిబ్బందితో విధుల్లో తిరిగి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు కాలనీవాసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రతి వ్యక్తికి సంబంధించిన ఆధార్ కార్డు ఇతర గుర్తింపు పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఓ కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరోవైపు యువత పెడదారిన పడకుండా గంజాయి, మద్యం కాలనీవాసులకు సూచించారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 కు సమాచారం అందించాలని కాలనీలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చేపడితే వారి సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి రూరల్ సీఐ నాగార్జున గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారుస్తాం

**రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం అతిగా మారుస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి సందర్శించి ఉమామహేశ్వర క్షేత్రం వద్ద ప్రత్యేక పూజలు గావించిన రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి. అనంతరం పర్యాటక శాఖ చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది వాటిని టూరిజం హబ్ గా మారుస్తూ నల్లమల



ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమవంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికై ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ,ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ , ఉమామహేశ్వర క్షేత్రం ఈవో శ్రీనివాసరావు దేవస్థానం పాలకమండల సభ్యులు , అర్చకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జోరుగా ఇసుక దందా...!

- పగలు రాత్రి తేడా లేకుండా సాగుతున్న ఇసుక వ్యాపారం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- దందా దారులకు రాజకీయ నాయకుల అండ



**ఇనుగుర్తి డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):** ఇసుక వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలనుకుంటున్నారా? అయితే మీకు సొంత ట్రాక్టర్ కలిగి ఉండి,మంచి పలుకుబడి పేరు మోసిన రాజకీయ నాయకులతో పరిచయం ఉంటే చాలు.మీ ఇసుక ట్రాక్టర్ ని ఏ అధికారి ఆపడు ఒకవేళ ఆపిన రాజకీయ నాయకులతో సంబంధిత అధికారులకు ఫోన్ చేయిస్తే చాలు మీ ట్రాక్టర్ ని వెంటనే వదిలేస్తారు.ఇలాంటి సంఘటన ప్రతినిత్యం ఇనుగుర్తి మండల కేంద్రంలో జరుగుతుంది. ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను సమీప వాగుల నుండి ట్రాక్టర్ లలో అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా అధికారులకు పట్టుబడతామనే భయం లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ ఇసుక అవసరమైన వారికి 4000 నుండి గరిష్టంగా 6000 వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒకవేళ అధికారులు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న రాజకీయ నాయకులు ఫోన్ చేసిన మరో క్షణమే వదిలేయడంతో రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలకు తావిస్తుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై మరియు వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# పాఠశాలలకు నిలిచిపోయిన బియ్యం సరఫరా



✻ మండల విద్యా వనరుల కేంద్ర డేటా ఎంట్రీ ఆపరేటర్ ల సమ్మె ప్రభావమే కారణం

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి ) :-** సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమ్మెతో పాఠశాలల్లో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. అంతేకాక మండల విద్యా వనరుల కేంద్రాలు తెరిచే వారు కరువయ్యారు. జనగాం జిల్లాలోని 12 మండలాల్లో దాదాపు 416 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. కాగా, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యాన్ని ప్రతినెలా విద్యా వనరుల కేంద్రంలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్ లు పాఠశాలల ప్రధానోపాధ్యాల ద్వారా సమాచారాన్ని సేకరించి రైస్ ఇండెంట్ ని జెనరేట్ చేసి. మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ వద్ద వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు వీరంతా సమ్మెలో ఉండడంతో పాఠశాలలకు బియ్యం సరఫరా నిలిచిపోయింది. జిల్లాలోని ఒకటి రెండు మండలాల్లో మాత్రమే ఎంఈఓలకు వేలిముద్ర అవకాశం ఉండగా ఆ మూడు మండలాల్లోని పాఠశాలలకు బియ్యం చేరేల ఉంది. మరోపక్క డేటా ఎంట్రీ ఆపరేటర్ లు, సమ్మెతో మండల విద్యావనరుల కేంద్రాలు తెరిచే వారు లేక ఉపాధ్యాయులు, అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతీరోజు విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం వివరాలను డీఈఓ కార్యాలయానికి చేరవేయడంలోనూ ఇక్కట్లు ఎదురవుతున్నాయి. అలాగే కేజీబీవీల్లో బోధన కుంటుపడుతోందని ఇప్పటికే విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తున్న నేపథ్యాన ప్రభుత్వం స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

– ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**పర్వతగిరి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లం దాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య, సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కుమారస్వామి, చిదురు తిరుపతి మాల మహానాడు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద బ్బేటనరసయ్య మాసాని యాకూబ్, దబ్బేట చిరంజీవి, సామాజిక కార్యకర్తలు గడ్డం ఉదయ్, జిల్లా అనిల్, బి ఆర్ఎస్. మండల ఉపాధ్యక్షుడు జంగిలి యాకయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ముప్పిడి చంద్రమౌళి, చెన్నా మల్ల నరసయ్య, హర్షం యాకయ్య, బొట్ల శ్రీధర్, రాపాక శీను, బర్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోల్డెన్ ఓక్ స్కూల్ క్రీడా సమ్మేళనం



**హనుమకొండ, ప్రజాజ్యోతి:** గోల్డెన్ ఓక్ పాఠశాల వార్షిక క్రీడా సమ్మేళనం 2024 - 25 హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం ఘనంగా జరిగింది. పాఠశాల చైర్మన్ గంట రవి కుమార్, గోల్డెన్ ఓక్ కాపువాడ ప్రధానోపాధ్యాయురాలు దీప్తి బసాని మరియు గోల్డెన్ ఓక్ శివనగర్ ప్రధానోపాధ్యాయులు మనోహర్ లతో కలిసి అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులకు గార్డ్ ఆఫ్ హానర్‌తో స్వాగతం పలికి పాఠశాలలోని నాలుగు హౌస్ లకు చెందిన విద్యార్థులు ఆకట్టుకునే మార్చ్ ఫాస్ట్ ని నిర్వహించారు. అనంతరం సంప్రదాయ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి, పాఠశాల ఛైర్మన్ బెలూన్‌లను గాలిలోకి వదలడం ద్వారా క్రీడలను ప్రారంభించినట్లు ప్రకటించారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఉత్తేజ కరమైన ప్రదర్శనలు మరియు కార్యక్రమాలను ప్రదర్శించారు. పిల్లలు చేసిన వివిధ రకాల డ్రిల్స్ ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత విద్యార్థులకు పరుగు పందాలు, రిలే రేస్ నిర్వహించారు. తదనంతరం ఛైర్మన్ గంట రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడా స్ఫూర్తిని పెంచాలని, చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో కూడా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం నుండి ఎంతోమంది క్రీడాకారులు ఒలింపిక్స్ లో పతకాలు గెలుచుకోవాలంటే పాఠశాల స్థాయి నుండే పిల్లలను ప్రోత్సహించాలి అని అన్నారు.

అనంతరం గెలిచిన విద్యార్థులందరికీ పతకాల ను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రణస్వి న్యూట్రిషన్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ



**సంగెం,(ప్రజాజ్యోతి):** ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మానవ శరీరానికి పోషకహారాలు సరిగా అందక దీర్ఘకలీక వ్యాధులకు గురివుతున్నారని సంగెం మండల మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి అన్నారు. ఆదివారం రోజున మండలంలోని కుంటపల్లి గ్రామంలో ప్రాణస్వి న్యూట్రిషన్ సెంటర్ ను గ్రామ పంచాయతీ దగ్గర ప్రారంభించారు.ఈ సందర్భంగా కందగట్ల కళావతి-నరహరి మాట్లాడుతూ..హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా శరీరానికి కావలసిన పోషకాలు అంది సంపూర్ణమైన ఆరోగ్యన్ని క్రమంగా సాధించవచ్చని అన్నారు. అదేవిధంగా నాగసాని రఘునాథం మాట్లాడుతూ..హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ గత నలబై ఐదు సంవత్సరాల నుండి వివిధ రకాల ఆరోగ్యరుగ్మాతలకు ఒక కోర్స్ తీసుకోవడం ద్వారా దివ్య ఔషాదంగా పనిచేస్తు ఇది ఒక కలియుగ సంజీవనిగా ప్రతి ఒక్కరికి లైఫ్ కొచ్ సలహాలు సూచనలు పాటిస్తూ మెరుగైన ఆరోగ్యాన్ని సాధించవచ్చని తెలియచేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమలో క్లబ్ ఇంచార్జ్ అడ్డగట్ల శారదా-రఘుపతి,గ్రామ మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం రజిత-సాంబయ్య, ఎలుగోయ లింగయ్య, జగన్నాధం, మొగిలయ్య, రౌతు నర్సయ్య,దానం స్వామి,జున్న రాజమల్లు,పెంతల ప్రతాప్, కావటి రాజు,జక్క వీరాస్వామి,దుండి సుధాకర్, గోపతి రాజు,సారంగం,ఎల్లాస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదిగల మహా దండోరను విజయవంతం చేయాలి



**మరిపెడ,డిసెంబర్22(ప్రజాజ్యోతి)** ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేవాలని కోరుతూ జనవరి 27న హైదరాబాద్ లో తలపెట్టనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులతో మాదిగల మహా దండోరను విజయవంతం చేయాలని మరిపెడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఐనాల వెంకన్న కోరారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు జరగకుండా నయా మనువాదులుకుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. 30 ఏళ్లుగా జరుగుతున్న మన ఉద్యమంలో నేడు మన లక్ష్యా సాధన దిశగా జాతి కళాకారులు,నాయకులు ముందుకు వచ్చి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, ఎమ్మె స్పీ మండల అధ్యక్షుడు కాంచనపల్లి దయాకర్. దూడపాక వెంకన్న,కొండ్రు పరశురాములు, సునీల్, వీరన్న, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇరుముడి పూజలు

**రాయపర్తి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని రామాలయం లో ఆదివారం రావులతండా, విద్యానగర్ తండా, జెతురం తండా అయ్యప్ప స్వాముల కు పెద్ద ఎత్తున నిర్వహించిన ఇరుముడి పూజ మహోత్సవంలో పాల్గొన్న బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి-ఉషశ్రీ దంపతులు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ మంత్రి

**రాయపర్తి, డిసెంబర్ 22 ,ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నద పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గాడిపెల్లి వెంకటయ్య ఇటీవల మరణించగా ఆదివారం వారిదశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్నరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి ):** సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసం లో కలిసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ ఘనపూర్ స్టేషన్ ను మున్సిపాలిటీ గా ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఘనపూర్ ను మున్సిపాలిటీ చేయడం లో విశేష కృషి చేసిన కడియం శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో సిపిఐ ఎప్పుడూ ప్రభుత్వానికి చేయూతనందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుగుణమ్మ, జిల్లా సహాయకార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యునస్, రఘునాథపల్లి మండల కార్యదర్శి కావటి యాదగిరి, ఘనపూర్ మండల కార్యదర్శి సముద్రాల రాజు, చిల్పూర్ మండల కార్యదర్శి కుమారస్వామి ఆశీర్వాదం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యభట్ట వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి



**తొర్రూరు, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు డివిజన్ కేంద్రం లోని ఆర్యభట్ట పాఠశాలలో ఈ నెల 28వ తేదీన జరిగే పాఠశాల 18వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పాఠశాల కరస్పాండెంట్ నెలకుర్తి మధుకర్ రెడ్డి కోరారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యభట్ట పాఠశాలను 2006-07వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాపించి 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవం లో గత అనుభవాలు, జరగబోయే నిర్ణయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ లు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్ననట్లు తెలిపారు. తమ పాఠశాలకు సిబిఐసి అనుమతి వచ్చిందన్నారు. వార్షికోత్సవంలో భాగంగా పాఠశాల సావనీర్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ శశికళ, ఉపాధ్యాయులు అశోక్, రామ్మూర్తి, మమత తదితరులు పాల్గొన్నారు.

## గాడి పెల్లి వెంకటయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి



**రాయపర్తి డిసెంబర్ 22,ప్రజాజ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నద పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గాడిపెల్లి వెంకటయ్య ఇటీవల మరణించగా ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనిమిరెడ్డి,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి డిసెంబర్ 22 ప్రజాజ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బొమ్మినేని రవీందర్ రెడ్డి కూతురు వివాహం కీర్తి రెడ్డి - సందీప్ రెడ్డి వివాహం ఆదివారం తొర్రూర్ రామ ఉపేందర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ .అర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రావుల సమ్మయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నివాళులు అర్పించారు



**పర్వతగిరి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో రావుల సమ్మయ్య ముధిరాజ్ అనారోగ్యంతో మృతి చెందారనే విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,మాజీ వార్డు సభ్యురాలు తుంగ ఈశ్వరమ్మ , సీనియర్ నాయకులు నరెడ్ల సూరయ్య, వర్ధినేని సతీష్ రావు, అజయ్ రావు, వంగ సాయికృష్ణ, రావుల రాజు, కరిమిల్ల సోమేశ్వరావు,నీ రటి వెంకన్న ,నూనె చంద్రు, రంగు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


## మండలంలో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్.



**రాయపర్తి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం సూర్య తండా, కాట్రపల్లి, కొలను పల్లి గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బూతు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపర్తి మండల ఎన్నికల అధికారి పూసాల శ్రీమన్ పాల్గొని అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. 178 వ బూత్ అధ్యక్షులుగా మునావతు సంతోష్ నాయక్ కాట్రపల్లి 156 వ అధ్యక్షులుగా రాపాక ప్రశాంత్ 103వ బూత్ అధ్యక్షులుగా వాసం సారంగం 104వ బూత్ అధ్యక్షులుగా వాసం ప్రశాంత్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి బీ.జే.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ బీ.జే.వై.ఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ బీ.జే.వై.ఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ శక్తి కేంద్ర ఇంచార్జ్ బద్రి నాయక్ కార్యకర్తలు అజయ్ శ్రీనివాస్ కళ్యాణ్ రాకేష్ కరుణాకర్ నవీన్ కుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**వరంగల్ సిటీ, ప్రజాజ్యోతి:** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట ఆదర్శ కాలనీలో మిట్టపల్లి కపిల్ కుమార్ నివాసంలో ఆదివారం అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు వేలిదే ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు అత్యంత ఘనంగా జరిపించారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి పడిపూజ లో భాగంగా గణపతి దేవుడితోపాటు లక్ష్మీదేవి, శ్రీ స్వామి అయ్యప్పను అత్యంత సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకించి ఎంతో భక్తిశ్రద్ధలతో పడిపూజ గావించారు. గురు స్వామి కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తి పాటలు భజనలతో ఆ ప్రాంతం భక్తి భావంతో పులకరించిపోయింది.స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ సందర్భంగా వందలాదిమంది అయ్యప్ప మాలదారులతో పాటు భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్, స్థానిక ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారినీ ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి సోదరుడు గారే రఘుపతి-దీపా దంపతుల ఏకైక కుమారుడు గారే సంజయ్ రామస్వామి మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నీ, చిరంజీవినీ ఆశీర్వధించి, శుభాకాంక్షలు తెలిపినా,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి. మండల యూత్ అధ్యక్షులు బొమ్మెరా కళ్యాణ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల పార్టీ ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్,ఎండీ మహమూద్,ఎండీ రఫీ, ఊళ్ళెంగుల నర్సయ్య,చిర్ర మల్లయ్య,ఐ రేడ్డి ఎల్లా రేడ్డి, గారే ఉపెల్ స్వామి,సాంబయ్య,,మండల సోషల్ మీడియా అధ్యక్షులు బండి రాజేందర్,టౌన్ యూత్ అధ్యక్షులు పీరాని ప్రవీణ్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మండల నాయకులు:- కందుకూరి కృష్ణా,ఆకారపు శంకర్, దేదావత్ రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గణిత ఫోరం ఆధ్వర్యంలో కృష్ణ కాంత్ నాయక్ కు ఘన సన్మానం

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): గణిత దినోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ ను ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని హయత్ నగర్ లో రాష్ట్ర స్థాయి గణిత ప్రతిభ పరీక్ష -2024 నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ జి రమేష్ బాబు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి చేతులమీదుగా కృష్ణ కాంత్ నాయక్ ను ఘనంగా




సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుడు సమాజానికి మార్గ నిర్దేశకుడు అన్నారు. చదువుతోపాటు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణకాంత్ నాయక్ పలువురికి ఆదర్శనీయుడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా వ్యవహరించినప్పుడే వృత్తి ధర్మం నెరవేరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అద్దంకి సునీల్, కొరివి కృష్ణ, శ్రీశైలం, శ్రీపతిరావు, అమరేందర్, నాగరాజు, బాలాజీ తదితరులు ఉన్నారు.

## గురువుల బోధనతోనే.. గౌరవప్రద జీవితం .!

హాలియా,డిసెంబర్22(ప్రజా జ్యోతి) : ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవ ప్రధముగా జీవిస్తున్నామని హాలియా పట్టణంలోని పూర్వ నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు.హాలియా పట్టణంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2007-2008 పదవ తరగతి పూర్వ విద్యార్థులంతా వారు విద్యనభ్యసించిన నాగార్జున ఉన్నత పాఠశాల ప్రస్తుతం (న్యూ కిడ్స్)లో ఆదివారం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దీనికి విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంత హాజరయ్యారు.తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హెూదాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారో వారి గురువులకు ఒక్కొక్కరు చెప్పుకుంటూ విలవించారు.దాదాపుగా దశాబ్దం తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ ఒక్కసారిగా తమ ఉపాధ్యాయులను చూడడంతో భావోద్వేగానికి గురయ్యారు.తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో స్థిర పడడంతో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తపరిచారు.పూర్వ విద్యార్థులు హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి అల్లర్లను గురువులు బోధించిన విషయాలను గుర్తు చేసుకుంటూ రోజంతా గడిపారు.భవిష్యత్తులో తామంతా ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,చిట్టి మల్ల శివకుమార్, గౌతమ్,ఉష,రవళి,మదన్ మోహన్ రెడ్డి,రాజశేఖర్ యాదవ్,రేణుక , సఫియా,సబీనా తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బెల్లం పట్టిక పట్టివేత... ముగ్గురిపై కేసు నమోదు, లారీ సీజ్

తుంగతుర్తి, డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి): అక్రమంగా భారీగా రవాణా చేస్తున్న నల్ల బెల్లం,పటికను ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురు నిందితులపై



కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత శనివారం విలేకరులకు తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్ లక్ష్మీ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల ఎక్స్ రోడ్డు గ్రామ శివారులో తుంగతుర్తి ఎక్సైజ్ పోలీసులు, జిల్లా టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో గంగారం, తమన వినీత్, షేక్ ఫరూక్ లు మహారాష్ట్రకు చెందిన %వీఎ%26క0075 గల లారీలో 30వేల కిలోల నల్ల బెల్లం, 100 కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారా తరలిస్తూ పట్టుబడ్డారు. వాహనంతో పాటు, బెల్లం, పటికను స్వాధీనం చేసుకొని, గంగారం అనే వ్యక్తిని అరెస్టు చేయగా ఏ2,తమన వినీత్ ఏ3 షేక్ ఫరూక్ పరారీలో ఉన్నట్లు సిఐ రజిత తెలిపారు.ఈ దాడులలో టాస్క్ ఫోర్సు సీఐ మల్లయ్య , ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి , రామకృష్ణ మరియు కానిస్టేబుల్ లు ఆంజనేయులు , కొండల్, ఇబ్రహీం,శ్రీకాంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

హుజూర్ నగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): ఇటీవల కాలంలో హుజూర్ నగర్ లో అకాల మరణం చెందిన గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ ఆఫీస్ సబార్డినేట్ ఇందిరాల నాగరాజు కుటుంబానికి కోదాడ డివిజన్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున రూ. 13000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి భవిష్యత్తులో కూడా పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు కూడా అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కామల్ల దుర్గారావు, హుజూర్ నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఉప్పల బోసు బాబు, మొలుగూరి నాగరాజు, ఇందిరాల రాము, సీతారాములు, సుధాకర్, సైదులు, ఉపేందర్, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి

ప్రపంచ దేశాలు గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయి

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నేడు మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ

డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని మంతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అని పేర్కొన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తిపై పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించాడని ఆవేదన వ్యక్తం చేశారు.ాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, బడుగు బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత క్రైస్తవులు, మైనార్టీలు, అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు.విభజించి పాలించు అనే




విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్లమెంట్ లో అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ కూడా అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పార్లమెంట్ లో ఆందోళన చేశాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకొని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను, అన్ని వర్గాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ధ్వజమెత్తారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీలో పలువురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులంతా పాల్గొంటారని పేర్కొన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, కిన్నెర అంజి, పేర్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల రక్తం.. పీల్చేస్తున్నారు..!

## పరీక్షల పేరుతో పిండేస్తున్నారు



వైద్య రంగం మొత్తం మాఫియాగా తయారైంది. కొద్ది మందిని మినహాయించి వైద్యుల వద్ద నుంచి మెడికల్ షాపులు, ల్యాబ్ల వరకు ప్రజలను దోచుకు తింటున్నాయి. వైద్యుల ఫీజు ఒక ఎత్తైతే.. మందుల ఖర్చు మరొక ఎత్తు. వీటన్నింటిని మించి వైద్య పరీక్షల పేరుతో ల్యాబ్లు చేస్తున్న దందా ఘోరంగా ఉంది. క్లినికల్ ల్యాబ్ల వద్ద నుంచి కమీషన్లు పొందుతున్న పలువురు వైద్యులు అవసరం లేకపోయినా రకరకాల వైద్య పరీక్షలు చేయిస్తూ రోగుల నడ్డి విరిచేస్తున్నారు. పరీక్షల సమయంలోనే తమకు జబ్బు ఎందుకు వచ్చిందిరా దేవుడా అని ప్రజలు తలలు పట్టుకుంటున్నారంటే పరీక్షల పేరుతో ఎంత వసూళ్లు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తనిఖీలు నిర్వహించాల్సిన వైద్యాధికారులు మామూళ్ల మత్తులో మౌనంగా ఉండడంతో క్లినికల్ ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్ల వారు ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు.

- అవసరం లేకపోయినా పలు రకాల వైద్య పరీక్షలు
- చిన్న జ్వరానికి కూడా రకరకాల టెస్టులు
- వైద్యులకు ల్యాబ్ నుంచి భారీగా కమీషన్లు
- బిల్లులు అడిగితే సమాధానం ఉండదు
- అధికారుల తనిఖీలు లేకపోవడంతో క్లినికల్ ల్యాబ్ల ఇష్టారాజ్యం
- స్వంతంగా ల్యాబ్లు నడుపుతున్న పలు ఆస్పత్రులు
- పరీక్షల పేరుతో అదనపు వసూళ్లు మామూలే

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్గొండ జిల్లాలోని నకిరేకల్ కు చెందిన ఓ వ్యక్తి జ్వరంతో బాధపడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చాడు. ఆయనను పరీక్షించిన అక్కడి వైద్యులు పలు టెస్టులు చేయించుకోమని ప్రిస్కిప్షన్ రాసి ఇవ్వడంతో ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న ల్యాబ్ లో సదరు వ్యక్తి టెస్టులు చేయించుకున్నాడు. పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే వాటిని చూసిన వైద్యుడు ఏమీ లేదు..చిన్నపాటి వైరల్ జ్వరం అంటూ మాత్రలు రాసిచ్చాడు. వైద్యుడికి కన్సల్టేషన్ ఫీజు 500, మందులు 1500 అయ్యాయి,



అయితే వైద్య పరీక్షలకు మాత్రం సదరు వ్యక్తికి రూ.20వేలు ఖర్చు అయ్యాయి. అదే విధంగా జిల్లాలోని దోమలపల్లీ గ్రామానికి చెందిన ఓ మహిళ తలనొప్పితో నల్గొండ పట్టణంలోని ఓ వైద్యుడిని ఆశ్రయిస్తే పరీక్షలు చేయాలంటూ స్కానింగ్ సెంటర్ కు పంపించారు. అక్కడ ఆ మహిళకు అయిన ఖర్చు అక్షరాలా 30వేలు, వైద్యుడికి, మందులకు అయిన ఖర్చు కేవలం రూ. 2 వేలు మాత్రమే. ఇలా రోగులకు అవసరం లేకపోయినా జిల్లాలోని పలువురు వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రులు.. క్లినికల్ ల్యాబ్లతో, స్కానింగ్ సెంటర్లతో కుమ్మక్కై, పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలంటూ ప్రిస్కిప్షన్ రాసి పరీక్షలు చేయించి సదరు సెంటర్ల వద్ద నుంచి కమీషన్లు పొందుతున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి సుస్తీకి కూడా అసలు కన్నా వడ్డీ జాస్తి అన్న చందాన వైద్యుడికి, మందులకు అయ్యే ఖర్చు కన్నా పరీక్షలకు అయ్యే ఖర్చు నాలుగింతలు ఎక్కువగా, కొన్నిచోట్ల అంతకు రెట్టింపు కూడా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక బిల్లులతో ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు జబ్బు వస్తే ఆస్పత్రికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. పరీక్షలకే వేలకు వేల రూపాయలు అవుతున్నాయని వాపోతున్నారు.

### • అధిక రేట్లు.. బిల్లులు ఉండవు

నల్గొండ జిల్లాలోని ప్రకాశం బజార్, డాక్టర్స్ కాలనీ, బస్టాండ్ సమీపంలో క్లినికల్ ల్యాబ్లతో పాటు ఎన్నో స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 194 డయాగ్నస్టిక్ సెంటర్ లు, 90 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో చాలా వాటికి అనుమతులు కూడా సక్రమంగా లేవని పలువురు ఆరోపిస్తున్నారు. అయినా తనిఖీలు చేసే వారు ఎవరూ లేకపోవడంతో వీటి దందా కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటిలో మెజార్టీ సెంటర్లలో పరీక్షలకు అయ్యే ఖర్చు చూస్తే తడిసి మోపెడు అవుతుంది. బిల్లులు కూడా ఇవ్వకుండా చిన్న చిన్న కాగితాల్లో అమౌంట్ వేసి సదరు మొత్తాన్ని కౌంటర్లలో చెల్లించమంటూ చెప్పేస్తారు. ఇటీవల జిల్లా లోని ఓ మండలానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో బాదపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పతిని ఆశ్రయించి పరీక్షలు చేయించుకున్నాడు. స్థానికంగా ఉన్న ఓ ప్రజా ప్రతినిధి వైద్య ఖర్చులకు సంబంధించి కాగితాలు తెచ్చిస్తే సీఎం రిలీఫ్ ఫం డ్ ఇప్పిస్తానని చెప్పడంతో పరీక్షల రూపంలోనే వేల రూపాయ లు ఖర్చు చేసిన ఆ వ్యక్తి సదరు ల్యాబ్ కు వెళ్లి బిల్లులు అడిగితే రూ.5 వేలు కడితేనే ఇస్తామని తెగేసి చెప్పడంతో.. గుడ్లనీరు కుక్కుకుని చెల్లించి బిల్లులు తెచ్చుకోవాల్సి వచ్చింది. జిల్లాలో వైద్య రంగం పెద్ద మాఫియాలా తయారైందని ఆ వ్యక్తి వ్యాఖ్యా నించాడంటే పరిస్థితి ఎంత దారుణంగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

### • వైద్యులకు కమీషన్ల కారణంగానే అధిక బిల్లులు..

గతంలో వైద్యులు తమకు పరీక్షలు చేయమని రాసేవారని వారు తమ వద్ద ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించేవారు కాదనికి జిల్లాలోని పలువురు ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల వారు చెబుతున్నారు. దీంతో తాము ఎంత ఖర్చు అయితే అంత మాత్రమే బిల్లు వేసేవారమని, మారుతున్న కాలంలో వైద్యులు కూడా తమ వద్ద కమీషన్లు ఖచ్చితంగా అడుగుతుండడంతో తాము కూడా ఖర్చు అయ్యే దానికన్నా అధికంగా బిల్లులు వేయాల్సి వస్తుందని ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్ల వారు చెబుతున్నారు. అయితే పేషెంట్లకు ఎందుకు సక్రమంగా బిల్లులు ఇవ్వటం లేదు అని ప్రశ్నించగా వారి దగ్గర సమాధానం లేదు. చాలా క్లినికల్ ల్యాబ్ లు, ఏ స్కానింగ్ సెంటర్ లో కూడా ఏ పరీక్షకు ఎంత అవుతుంది. అన్నది ధరల పట్టికలు కూడా వేయడం లేదు. మనిషిని బట్టి వైద్యుడి కమీషన్ ను బట్టి బిల్లులు వేస్తూ రోగుల రక్తాన్ని పరీక్షించే సంగతేమో కానీ జలగల్లా రోగుల రక్తాన్ని అందరూ పీల్చి తాగుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### • తూతూ మంత్రంగా తనిఖీలు...

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్లినికల్ ల్యాబ్లను, స్కానింగ్ సెంటర్లను తనిఖీచేసి సక్రమంగా ఉంచాల్సిన బాధ్యత ఉంది. అయితే వారు స్కానింగ్ సెంటర్ల నుంచి, క్లినికల్ ల్యాబ్ల నుంచి నెలవారీ మామూళ్లు స్వీకరిస్తూ అలాగే వైద్యుల నుంచి ప్రయోజనాలు పొందుతూ వారు చెప్పినట్లుగా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి అంతా బాగుందన్నట్లుగా చెబుతున్నారని విమర్శలు వస్తున్నాయి. వైద్యులు, క్లినికల్ ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్ల అవినాభావ సంబంధం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఎటుంచి బలవుతున్నది పేద ప్రజలే. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయమై దృష్టి సారించి దోపిడీ నుంచి ప్రజలకు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

### • మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్...


ప్రైవేటు క్లినికల్ ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్ల లలో అధిక ఫీజుల వసూలు, నామమాత్రపు తనిఖీలపై వివరణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సంప్రదించగా మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. అందుబాటులోకి రాలేదు.

# గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలి

గ్రామదేవతల ఆరాధన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం.. ఉప్పలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

కోదాడ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ పూజలు

కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): ఉప్పలమ్మ తల్లి దీవెనలతో రవాణా, వర్తక,వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, విద్య, ఉపాధి రంగాలు సుభిక్షంగా ఉండాలని పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ సంధర్బంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు కోదాడ ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ ఎలమందల నరసయ్య,సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు,సామినేని ప్రమీల, పైడిమర్రి వెంకటనారాయణ,దొంగరి శ్రీను, విలాస కవి నరసరాజు, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్‌గా తీర్చిదిద్దాలి

* రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ
* పీ.హెచ్.సీ, ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లకు ప్రారంభోత్సవాలు
* ఉమ్మడి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష
* వచ్చే ఉగాది నాటికి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని ఆదేశం
* వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం
* మౌలిక సదుపాయాల మెరుగుదలకు తక్షణ మంజూరీలు ఇస్తామని వెల్లడి
* విధులను విస్మరించి ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టీకరణ
* సేవా భావంతో పనిచేస్తూ సర్కారీ వైద్యం పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని డాక్టర్లకు ఉద్బోధ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, డిసెంబర్ 22 :** ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులకు హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 38.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభోత్సవాలు చేశారు. అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సేవలను పరిశీలించి, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కోటీ 56 లక్షల రూపాయల వ్యయంతో రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ లోని జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రోగులను పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వైద్య సేవల స్థితిగతులపై వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం వారీగా జీజీహెచ్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరమైన సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వైద్య పరికరాల ఆవశ్యకత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మంత్రి దృష్టికి తెచ్చారు. సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాకేష్ రెడ్డి తదితరులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. జీజీహెచ్, ఎంసీహెచ్ ఆసుపత్రులలో బోరు మోటార్ల ఏర్పాటుకు అవసరమైన వ్యయాన్ని తన నియోజకవర్గ కొత్త నిధుల నుండి మంజూరు చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సమీక్ష సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య సేవల విషయంలో నిజామాబాద్ జిల్లాకు ఇదివరకు ఎంతో మంచి పేరు ఉండేదని, ప్రస్తుతం కూడా వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ పూర్వ ప్రతిష్టను పునరుద్ధరింపజేయాలని సూచించారు. ప్రభుత్వపరంగా ఎన్ని సదుపాయాలు కల్పించినా, వైద్య సేవల్లో లోపాలు ఉంటే ప్రయోజనం శూన్యంగా మారుతుందన్నారు. పేదలకు మెరుగైన సేవలు అందించడమే పరమావధిగా ప్రతి ఒక్కరు సేవా తత్పరతతో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని హితవు పలికారు. ప్రభుత్వ వైద్యులు విధులకు ఎగనామం పెట్టి ప్రైవేట్ క్లినిక్ లు, ప్రైవేట్ ప్రాక్టీస్ లకు పరిమితమైతే సహించే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహణపరమైన లోపాలను సరిదిద్దుకుని, వచ్చే ఉగాది నాటికి వంద రోజుల్లోపు పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా అంకితభావంతో పని చేయాలని సూచించారు. సబ్ సెంటర్ మొదలుకుని జిల్లా ఆసుపత్రులు, జీజీహెచ్ హాస్పిటల్ కు అవసరమైన అన్ని సదుపాయాలు తక్షణమే సమకూరుస్తామని, వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి అధునాతన వైద్య పరికరాలను మంజూరు చేస్తామని అన్నారు. ఆయా ప్రాంత ప్రజల అవసరాలు, దూర భారం తదితర అంశాలను బట్టి రాష్ట్రంలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తిస్తే సర్కారీ దవాఖానాల పట్ల ప్రజల్లో భరోసా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల వారు హైదరాబాద్ కు వెళ్లేందుకు దూరభారమైనందున మధ్యస్థంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యారోగ్య శాఖ పనితీరులో మార్పు రావాలని, నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి ఉద్బోధించారు. మందుల కొరత, వైద్య సేవలలో నిర్లక్ష్యం అనే ఫిర్యాదులు లేకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాకు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్, ట్రామా కేర్ యూనిట్, కాన్సర్ చికిత్స కేంద్రాన్ని వచ్చే మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే మంజూరు చేసేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డీఎంఈ డాక్టర్ వాణి, అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

# మెరుగైన విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

* రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
* రెంజల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, డిసెంబర్ 22 :** ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రతను ప్రజలకు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ, పీ.హెచ్.సీలను సీహెచ్ సీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంకనూ 300 పైచిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు ఆదివాసి ప్రాంతాలలో వీటి ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఇటీవలే 213 నూతన అంబులెన్స్ లను ప్రజలకు అంకితం చేసిందని గుర్తు చేశారు. ఇంకనూ మరో 85 వరకు అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని వివరించారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు వీలుగా జాతీయ రహదారులపై ప్రతి 35 కిలో మీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, వాటికి అంబులెన్స్ లను అనుసంధానం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించామన్నారు. వైద్య సేవల కోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా, అభద్రతాభావానికి గురికాకుండా వారికి అన్ని విధాలుగా ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రతి చోట సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా 90% వరకు ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతూ, అనేక రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అదనపు లేబరేటరీలను ఏర్పాటు చేస్తూ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లను నూతనంగా నియమిస్తున్నామని వివరించారు. అవసరం అయిన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మెరుగైన విద్య వైద్యం సాధ్యం



* రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
* రెంజల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి

**రెంజల్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి ):** ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందుబాటులోకి తెస్తూ సామాజిక భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రతను ప్రజలకు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ, పీ.హెచ్.సీలను సీ హెచ్ సీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంకనూ 300 పైచిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు ఆదివాసి ప్రాంతాలలో వీటి ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. అత్యవసర సమయాలలో అన్ని ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఇటీవలే 213 నూతన అంబులెన్స్ లను ప్రజలకు అంకితం చేసిందని గుర్తు చేశారు. ఇంకనూ మరో 85 వరకు అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని వివరించారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు వీలుగా జాతీయ రహదారులపై ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, వాటికి అంబులెన్స్ లను అనుసంధానం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్‌లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించామన్నారు. వైద్య సేవల కోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా, అభద్రతాభావానికి గురికాకుండా వారికి అన్ని విధాలుగా ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రతి చోట సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా 90% వరకు ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచుతూ, అనేక రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అదనపు లేబరేటరీలను ఏర్పాటు చేస్తూ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లను నూతనంగా నియమిస్తున్నామని వివరించారు. అవసరం అయిన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా సంక్షేమం, వారి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపర్డంట్ ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్, మండల నాయకులు జావిదోద్దీన్, సాయిబాబా గౌడ్ నాగభూషన్ రెడ్డి,సురేందర్ గౌడ్, సాయి రెడ్డి ధనుంజ య, రాములు,వెంకట్, కార్తీక్, కిరణ్, ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్లో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 22 :** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటస్వామితో తనకు గల అనుబంధాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రిలో కార్డియాలజిస్టు, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్లను నియమించాలని మంత్రి దామోదర రాజనర్సింహను ఎంఐఎం నాయకులు విన్నవించారు. ఆదివారం జీజీహెచ్ను సందర్శించిన ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు మంజూరు కావడంతో.. పేదలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. జీజీహెచ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి పలువురి చేరిక



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్22(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామనికి చెందిన పలువురు కాంగ్రెస్,బీజేపీ నాయకులు ఆదివారం కాంగ్రెస్,బీజేపీ పార్టీలను విడి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్బంగా వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం అయిందని అందుకే కాంగ్రెస్ ను విడి బిఆర్ఎస్ లో చేరినట్లు వారు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరం కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని దొంగ హామీల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుదామని అన్నారు. అన్నివిధాలుగా పార్టీ మరియు నేను మీకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామనికి చెందిన టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అధైర్య పడవద్దని మనో ధైర్యంగా ఉండాలని,కుటుంబంకు అండగా ఉంటామని వారికి ధైర్యం తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## గౌతమి మోడల్ స్కూల్ లో ఘనంగా రామానుజన్ ముందస్తు జన్మదిన వేడుకలు

**కామారెడ్డి బ్యూరో,,డిసెంబర్22(ప్రజాజ్యోతి):** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గౌతమిమోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, పాటలు, ఉపన్యాసాలు, లాజికల్ ప్రశ్నలు,గణితం,యొక్క విశిష్టత గణితపాటల పైన నృత్యాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 13 ఏళ్లకే ఎస్ఎల్ లోని త్రికోణమితి పై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాకుండా సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారని చెప్పారు. 20వ శతాబ్దంలో ప్రపంచ మేధావుల్లో ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడిగా రామానుజన్ కు దక్కిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామికి నివాళులు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 22( ప్రజాజ్యోతి):** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకను అధికారికంగా ఆదివారం కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. వర్ధంతి వేడుకలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, వెంకట్ రాజు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 25న జోగిపేటలో బజరంగ్దళ్ శౌర్య యాత్ర

* సభకు బజరంగ్దళ్ అఖిలభారత కన్వీనర్ నీరజ్ రాక
* భారీగా ఏర్పాటు చేస్తున్న స్థానిక బజరంగ్దళ్ నాయకులు, కార్యకర్తలు
* దాదాపు ౨౦౦౦ మంది హిందూ యువకిశోరాలతో భారీ బహిరంగ సభ
* ఇంటికొక హిందు యువకుడు సభకు తరలిరావాలని పిలుపు



**అందోల్, డిసెంబర్22 (ప్రజాజ్యోతి):** బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ తెలిపారు. ఈనెల 25వ తేదీన బజరంగ్ దళ్ అఖిలభారత కన్వీనర్ శ్రీ నీరజ్ దునేరియా ఈ సభకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జోగిపేట ప్రాంతంలో కనీవినీ ఎరుగని రీతిలో, దాదాపు రెండు వేల మంది యువకిశోరాలతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వేలాది మంది హిందూ యువకిశోరాలకు త్రిశూల్ దీక్ష కార్యక్రమం చేపడుతున్నట్లు అని అన్నారు. శనివారం మధ్యాహ్నం అందోల్ లోని గరుడ ఆంజనేయస్వామి దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు మధురనేని సుభాష్ చందర్, చింతల వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మతమార్పిడి పెరిగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మతమార్పిడి మహమ్మారి నుంచి హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు.బజరంగ్దళ్ నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. కొంతమంది హిందువుగా ఉద్యోగాలు సంపాదించాక మతం మారి హిందూ ధర్మంపైనే దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి వారి ఆటలు సాగనివ్వమని, హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యక్రమాలు అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ధర్మ రక్షణలో రాజీలేని పోరాటం చేయడం.. ఎంతటి వారినైనా ఎదిరించడం బజరంగ్ దళ్ కార్యకర్తలకు కొత్త కాదని గుర్తు చేశారు. శాంతియుతమైన ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించాలని చూస్తే, ఆ విద్వేషాలకు తగిన మూల్యం చెల్లించుకునేందుకు సిద్ధంగా ఉండాలని కొంతమంది అధికారులకు హెచ్చరించారు.

జోగిపేట పట్టణంలో ఒక మహా యజ్ఞం చేపడుతున్నామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ మహా యజ్ఞం లో పాల్గొనేందుకు ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ యువకుడు కదిలి వచ్చి శక్తి ప్రదర్శన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బజరంగ్దళ్ అఖిలభారత కన్వీనర్ నీరజ్ గారు మన ప్రాంతానికి రావడం అదృష్టమని అన్నారు.

సంగారెడ్డి పరిధిలోని దాదాపు 200కు పైగా గ్రామాల నుంచి హిందూ యువకిశోరాలు ఈ బజరంగ్దళ్ ర్యాలీకి తరలివస్తున్నారని.. ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం అన్నారు. డిసెంబర్ 25వ తేదీ జోగిపేటలో బజరంగ్దళ్ ఒక అద్భుత చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు.హిందూ యువకులంతా కలసికట్టుగా ధర్మ రక్షణ కోసం పాటుపడాలని సూచించారు. హిందూ యువతులను మతమార్పిడి మహమ్మారి నుంచి, లవ్ జిహాద్ నుంచి రక్షించుకుంటామన్నారు. ముక్కోటి దేవతలకు నిలయమైన గోవులను రక్షించి, హిందూ ధర్మాన్ని కాపాడుతామన్నారు. దేవాలయాల భూములను కబ్జా కోరల నుంచి కాపాడి, దేవాలయాల ప్రతిష్టను పెంచుతామని వివరించారు. అంతకుముందు డిసెంబర్ 25వ తేదీన నిర్వహించే భారీ ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను విశ్వహిందూ పరిషత్ నాయకులు విడుదల చేశారు.ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగం సంఘటన కార్యదర్శి మల్లేష్, బజరంగ్దళ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ప్రభు కుమార్ గౌడ్, నాయకులు చిరంజీవి,సురేష్,మనోజ్ కుమార్, కరుణాకర్, శ్రీకాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 14వ అయ్యప్ప మహా పడిపూజకు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ఆహ్వానం...

*రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్



**మనోహరాబాద్, డిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి)** మండలంలోని కళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అయ్యప్ప 14వ మహా పడిపూజ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను సోమవారం జరిగే మహా పడిపూజకు హాజరుకావాలని 14వ మహా పడిపూజ ఆహ్వాన పత్రిక అందజేశారు.రాష్ట్ర సర్పంచుల ఫోరం మార్చి ఉపాధ్యక్షులు కళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్, తెలిపారు. కళ్ళకల్ కె ఎల్ ఆర్ గ్రీన్ హబ్ తన సొంత ఇంటి వద్ద అయ్యప్ప మహా పడిపూజకు భక్తులు హాజరై అయ్యప్ప మహా పడిపూజ విజయవంతం చేయాలని అయ్యప్ప పూజకు అందరూ ఆహ్వానితులే అని ఆయన తెలిపారు.

## ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాటు పరిశీలించిన కలెక్టర్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్22** ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికి లో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి గౌరవ ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతరని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 21;** వ్యక్తి అదృశ్యమైన సంఘటన దొంతి గ్రామంలో చోటుచేసుకుంది, ఎస్సై మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం శివంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన మునిగే దినేష్ రెడ్డి (25) కొండ్లకోయ లో ప్రైవేట్ కంపెనీలో పనిచేసేవాడు అని,తే దీ 19 నాడు ఉదయం 9:30 గంటలకు తన బైక్ పై కంపెనీకి వెళుతు న్నాను అని ఇంట్లో నుంచి వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి రాలేదు అని,చుట్టుపక్కల,బంధువుల వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదని, అతని తండ్రి మునిగే తిరుపతిరెడ్డి దరఖాస్తు ఇచ్చారు అని తెలిపా రు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై మధుకర్ అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వంజరి లక్ష్మణ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 21;** శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వంజారి గౌరి శంకర్ కుమారుడు వంజరి లక్ష్మణ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని అమరావతిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మాజీ ముఖ్యమంత్రి నీ కలుసుకోవడ సంతోషంగా ఉందని తెలిపారు.

## నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 22** కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు




# సిపిఎం నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి



**చేర్యాల ప్రజాజ్యోతి :** సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు 2025 జనవరి 25 నుండి28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు, శుక్రవారం చేర్యాల పార్టీ కార్యాలయం లో పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్తిరెడ్డి హాజరై మాట్లాడుతూ, ఈ మహాసభలలో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయకరంగాన్ని దివాలా తీస్తున్నాయని అన్నారు, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారిందని ఆర్థిక అసమానతలు పెరిగిపోతుందని ప్రజలు చెమటోడ్చిన ఈ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చావుకుగా కట్టబెడుతుందని అన్నారు, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఇలా అన్ని వర్గాల ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం, మరియు వాటి సాధన కోసం, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూనే అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు, అందులో బాగంగానే భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రణాళికను సిద్ధం చేసుకోవాడానికే 2025 జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో రాష్ట్ర నాలుగో మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు, జనవరి 25 న ,జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, గొర్రె శ్రీనివాస్,స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, రేపాక కుమార్, మల్కని ఎల్లయ్య, దొండ కాయలు సంపత్, సూ ర్ణ తిరుపతి, ఎండి కరీం, శాఖ కార్యదర్శులు దండ్ల రమేష్, బొడిగం చంద్రరెడ్డి, గోగురు చంద్రకళ,గుండ్ర రవీందర్, మర్యాల సత్తయ్య,ఎండి ఏజాస్, పొన్నమైన సిద్దులు, తాడురి నర్సింలు,శెనిగరం కిష్టయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

* ముఖ్య అతిథులుగా జేపీ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ జ్యోతి పండాల్



**జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు మరియు వారి కుమార్తె ఝాన్సీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ జ్యోతి పండాల్ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ జ్యోతి పండాల్ హాజరై లోక రక్షకుడు ఏసుప్రభువు పుట్టినరోజు వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో నాయకులు అప్సర్ దిల్దార్, అంజలి, ఝాన్సీ, ప్రవీణ్ కుమార్, ప్రజ్వల్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



**జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 ఆటల పోటీల్లో పోటీ చేసిన - ఝరాసంగం మోడల్ కళాశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఇస్మాయిల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి కరాటే పోటీలలో అదే కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న స్నేహ రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తేనావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థి రాణించాలని ఆకాంక్షించారు.

# గడ్డం వెంకటస్వామి(కాకా)10వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**హుస్నాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, కూడు గూడు నీడ కోసం బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం అదేవిధంగా పింఛన్ వ్యవస్థను తీసుకొచ్చిన కార్మిక పక్షపాతిగా పేరు గడించిన ఉద్యమకారుడని అహర్నిశలు శ్రామికుల కోసం పరితపించిన మానవతావాది అని కొనియాడారు. హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు అధ్యక్షతన నిర్వహించగా ఆయన మాట్లాడుతూ కాకా ఆశయాన్ని ముందుకు నడిపించడం కోసం వారి వారసులుగా వారి కుమారులు వారి మనవడు నేడు అదే తరహాలో ముందుకు వెళుతున్నారన్నారు. భావితరాలకు వారి యొక్క ఆలోచన విధానాలు పేద ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్ మాట్లాడుతూ దళితుల కుటుంబంలో పుట్టిన కాకా వెంకట స్వామి పేద బడుగు బలహీన వర్గాల కోసం పేదలు అభివృద్ధి చెందాలని అనునిత్యం తపన పడిన వ్యక్తిగా రాజకీయంగా హార్థికంగా పేద ప్రజలు ఎదగాలని వారికి సేవ చేయాలని నిస్వార్థంతో పనిచేసిన కార్మిక పక్షపాతి కాకా వెంకటస్వామి అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న రాజు సభా కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరిస్తూ కాక వెంకట స్వామి కుటుంబం తొలిదశ తెలంగాణ ఉద్యమం మలి దశ ఉద్యమంలో వారి పాత్ర కీలకమైనటువంటిది జై తెలంగాణ అన్న వ్యక్తిగా చరిత్ర పుటలలో ఎక్కిన తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడని అన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండి హసన్, కౌన్సిలర్ భుక్య సరోజన, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లావుడియా బిఖ్య నాయక్, పోతుగంటి బాలయ్య, 2వ వార్డ్ కాంటెస్ట్ అభ్యర్థి బూరుగు కృష్ణస్వామి, పున్న సంపత్, లావుడియా కైలు నాయక్, మాజీ సర్పంచ్ పోలు సంపత్, సంఘ కుమార్, సావుల వెంకటస్వామి, రమేష్, మధు, సాంబరాజు, చిరంజీవి, కొడముంజ మహేందర్, సావుల వెంకట్, మార్క అనిల్ గౌడ్, మహిళ నాయకురాలు గడిపే రమాదేవి, నాయిని రజిత, బోయిని కమల, వేల్పుల సంపత్, పూదరి శ్రీనివాస్ గౌడ్, కాశవేణి రమేష్, తల్లం విక్రం, జెల్ల రమేష్, దండి కొమురయ్య, బత్తుల రవి, గడిపే బాలు, రాజయ్య, రమేష్, బత్తుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి



* సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
* వీరన్నపేటలో సీపీఐ సభ్యత నమోదు పునరుద్ధరణ

**చేర్యాల (ప్రజాజ్యోతి):** ఈనెల 26న న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామ, మండల కేంద్రాల్లో అరుణ పతాకాలను ఎగురవేయాలని, ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య సాధనలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఈ ఆవిర్భావ వారోత్సవాల్లో సీపీఐ పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, సిద్ధిరాం భద్రయ్య, చిగుల్ల నరేష్, జూకంటి చంద్రం, చిగుళ్ల నాగరాజు, దండబోయిన కనకయ్య, బింగి లింగం, పోతుగంటి భరత్ కుమార్, పోకల కనకయ్య, మేక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ కి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



**చేర్యాల ప్రజాజ్యోతి :** చుంచనకోట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి అనారోగ్యం తో మృతి చెందారు విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు

# మాజీ జెడ్పీటిసి గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు



**రాయపోల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** రాయపోల్ మాజీ జెడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి స్వగ్రామమైన తిమ్మక్కపల్లిలో ఆదివారం జరిగిన నూతన గృహప్రవేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్. బూరుగుపల్లి ప్రతాపరెడ్డి. మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్. దుబ్బాక బిఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తిక. మనోహర్ రావు. పంగ మల్లేశం. తోట కమలాకర్ రెడ్డి. రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి. ఇప్ప దయాకర్. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. మండల కోఆప్షన్ మాజీ సభ్యులు పర్వేజ్. ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి. సీనియర్ నాయకులు దార సత్యనారాయణ. స్టీవెన్ రెడ్డి. నర్ర రాజేందర్. మంజూర్. గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ణంపల్లి రాజిరెడ్డి. వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చేర్యాల ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు జనగామ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచించారు. ఆదివారం చేర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా మంచాల చిరంజీవులు నియమించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజే మల్లేశం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జమ్మికుంట, డిసెంబర్22,ప్రజాజ్యోతి :
రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు అందించాలని పి డి ఎస్ యు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు.. ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారని యస్ యస్ ఏ లో పనిచేస్తున్న పది విభాగాలకు చెందిన ఉద్యోగులు న్యాయంగా వారికి రావలసిన సౌకర్యాల కోసం అనేక ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ నేడు సమ్మెలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు...ఈ సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగుల ధర్నా టెంట్లు దగ్గరికి వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షులు హోదాలో రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు వివిధ వేదికల్లో బట్టి విక్రమార్క సహా అనేకమంది కాంగ్రెస్ పెద్దలు సైతం ఉ




ద్యోగులకు హామీ ఇచ్చారు..కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు సాధారణంగా ఉన్న సేవలను వీరు ఉపయోగించుకునే పరిస్థితి లేదని సాధారణ సెలవులు, ప్రసూతి సెలవులు కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఇక పిఎఫ్, ఈఎస్ఐ లాంటి లేనే లేవు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, న్యాయబద్ధంగా రావలసిన రక్షణ పథకాలకు కూడా రావడం లేదని అన్నారు. పదేళ్లుగా ఈ సంస్థల అభివృద్ధిని కోసం పేద పిల్లల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఉద్యోగులు, వర్కర్స్ రెగ్యులరైజ్ చేసే ఉద్దేశమే ప్రభుత్వాలకి లేదు అనిపిస్తుంది. మణిపూర్, పంజాబ్, త్రిపుర, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో బేసిక్ పే చెల్లిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం కూడా దక్కడం లేదు వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే సర్వ శిక్ష అభియాన్ ని విద్యా శాఖలో విలీనం చేయాలని అందరిని రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం, బేసిక్ పే నిర్ణయించాలని, ఈఎస్ఐ పిఎఫ్ వైద్య తదితర సౌకర్యం కోస డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్, నార్ల ఆకాష్, నార్ల శ్రీజస్, సన్నీ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## దుబాయ్ ఎల్లాల శీనన్న సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలి

ప్రజా జ్యోతి: జగిత్యాల్, డిసెంబర్ 22
సేవే మా లక్ష్యం సహాయమే మా ఆయుధం అనే నినాదం తో ముందుకు వెళ్తున్నా దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి
అదే స్పూర్తి తో
శ్రీ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి (శీనన్న) గారి పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు అనగా ఆదివారం రోజున




దుబాయ్ లోని దుబాయ్ బ్లడ్ దోనేషన్ సెంటర్ లో మెగా బ్లడ్ డోనేషన్ (రక్తదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులతో పాటు వాళ్ళ మిత్రులు పాల్గొని రక్తదానం శిబిరం విజయవంతం చేయడం జరిగింది.

## కొత్తపల్లిలో సీఎం కప్ టోర్నమెంట్ సెలెక్షన్స్

కరీంనగర్ రూరల్,డిసెంబర్ 22,ప్రజాజ్యోతి,
కొత్తపల్లిలోని ట్రైల్స్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ జూనియర్ బాయ్స్,గర్ల్స్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి హాజరైన డివైఎస్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సెలక్షన్లో విన్నెర్స్ గా కరీంనగర్ బాలబాలికలు జట్లు,రన్నర్స్ గా సిరిసిల్ల,జగిత్యాల జట్లు గెలుపొందడం జరిగిందన్నారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు హనుమకొండలో ఈ నెల 27 నుండి 30 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొనడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి,అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ యాదగిరి సుజిత్ రావు, డైరెక్టర్ పోలసాని శిరీష,టోర్నమెంట్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్,సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి కరీంనగర్ జిల్లాల టీం లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ నాయకుని తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి): పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తండ్రి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో





గాయపడగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, నలిగంటి మల్లీశ్వరి, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చిలుముల స్వప్న, మునిగాల చందు, గుర్రం రాజేందర్ రెడ్డి, కడారి శంకర్, చీకటి కుమారస్వామి, జక్కుల అనిల్ కుమార్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, నల్లాల అఖిల్, మచ్చ రమేష్, కోలాపురి శ్రీకాంత్, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, పెద్ది శ్రీనివాస్, తొడేటి డేవిడ్, సత్తు శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, బండారి సంపత్, రాజన్నల తిరుపతి, సంబోజి సునీల్, వెల్మ కృష్ణారెడ్డి, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్యాణపు శ్రీనివాస్, దూస కైలాసపతి, సోమిడి శ్రీనివాస్, రమేష్, తిరుపతి రెడ్డి , కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన ఆర్.కృష్ణయ్యను సన్మానించిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి)
రాజ్యసభ ఎంపీ గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్. కృష్ణయ్యను ఈరోజు బీసీ భవన్ లో నూతన ఎంపీ కృష్ణయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యులుగా కృష్ణయ్య కి అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా కృష్ణన్న బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేయడంలో ఆర్ కృష్ణయ్య కీలక పాత్ర పోషించనున్నట్లు శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి



స్వరూపశ్యాం,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమా మహేశ్వర బీసీ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కొత్త గనులతోనే సింగరేణి కి మనుగడ

### సింగరేణికి రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

గోదావరిఖని , డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)
కొత్త గనులు ఏర్పాటు చేస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుందని సంస్థ గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ అన్నారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో యూనియన్ ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలుపును తోటి కార్మిక సంఘాలు ఓర్వలేకపోతున్నాయని వాపోయారు.10సంవత్సరాలు గుర్తింపు సంఘం గా ఉన్న టిబిజికెఎస్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదనితాము చేసిన ఒత్తిడి వల్ల యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించిందని గుర్తు చేశారు.జీర్ణించుకోవాలని కొన్ని కార్మిక సంఘాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ తమ యూనియన్ ను బదనాం చేసేందుకు కొన్ని కుట్ర చేస్తున్నాయని మండి పడ్డారు.ఎవరు ఎన్ని విమర్శలు చేసినప్పటికి తాము దీటుగా ఎదుర్కొంటామన్నారు.అసలు సింగరేణి లో ఎన్నికలు అవసరం లేదని యాజమాన్యం తో ములాఖతై కార్మికుల కు ద్రోహం చేసిన సంఘాలు ఏఐటియుసి పై ఆరోపణలు,విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు .
అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కావని, ఒక పద్ధతి ప్రకారం యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు.సింగరేణి కి




రావలసిన రూ.33వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్టీపీసీ కి సరపరా చేస్తున్న బొగ్గు డబ్బులతో కార్మికుల కు జీతాలు అతి కష్టం మీద ఇస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని పేర్కొన్నారు.యూనియన్ మెంబర్ షిప్ కు కార్మిక వర్గం సహాకరించి ఏఐటియుసి ని బలోపేతం చేయాలని కోరారు.యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్,బ్రాంచి నాయకులు రంగు శ్రీను,ఎస్ వెంకట్ రెడ్డి,బోగ సతీష్ బాబు,గండి ప్రసాద్,పెర్క మహేందర్,మిట్ట శంకర్,కే.శ్రీనివాసరావు,ఎం.డి.సోహేల్,చెప్యాల భాస్కర్,ఆకునూరి శంకరయ్య,సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్,ప్రజా సంఘాల నాయకులు సూర్య,ప్రీతం, ఎం.ఎ.గౌస్ తో పాటు ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్, పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి రూప కల్పనకు కృషి

### మార్పు కోసమే రాజకీయాల్లోకి

### మానకొండూర్ ఆత్మీయ సమ్మేళనం లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి)
తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని,కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానకొండూర్ మినీ ట్యాంక్ బండ్ నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొట్టి నా జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు.ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు...గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు. కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు.గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.గురుకుల,మోడల్, కేజీబివి లలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకై కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ గురుకులాలలో కీచన్, మెస్,కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనిఅన్నారు. గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.



# నిత్యావసర సరుకులు పంపిణీ

చొప్పదండి ,డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):
గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చొప్పదండిలో 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ లో



రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, ప్రాజెక్టు డైరెక్టర్ జోగుపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎం సి ఓ తుకారాం, నాగరాజు, నాగభూషణం, రాజు, కైలాసపతి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడైన కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల నర్సయ్య ఇటీవల మరణించారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి సొసైటీ తరఫున 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సత్తు నర్సయ్య, సత్తు తిరుపతి, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భజన బృందానికి సన్మానం

చొప్పదండి ,డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యులను గంటలపల్లె లో జరిగిన పడిపూజ కార్యక్రమంలో సునీత-సుధాకర్ రెడ్డి దంపతులు సన్మానించారు.



పడిపూజ సందర్భంగా ఆలపించిన భజన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. భజన బృందం సభ్యులైన చీకట్ల లచ్చయ్య,అనుమాళ్ళ సుధాకర్, శీపెల్లి రాజులను అభినందించి సన్మానించారు.

## కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 22,ప్రజా జ్యోతి
, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



విప్ అడ్లూరి లక్ష్మణ్ గారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శనం అనంతరం ఎమ్మెల్సీ బెల్లపు బంగారం తూకం వేశారు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సి మాట్లాడుతూ ప్రజలందరు సుభిక్షంగా వుండాలని ఆ భగవంతుడిని వేడుకున్నాడు అని చెప్పారు.

## దొంగ మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

జగిత్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా లోని గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న దొంగ మల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా స్వామి వారిని ఆదివారం రోజున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్
అనంతరం దేవాలయంలో తులాభారంలో పాల్గొని నిలువెత్తు బంగారాన్ని సమర్పించి,ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు.. ముఖ్య అతిథిగా హాజరైన జావేద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం





అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మంత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కె కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయునికి సంఘం ఘన నివాళి

సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గాదె ఉమామహేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నివాళి అర్పించింది.ఆదివారం సత్తుపల్లి లోని ఆయన స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద సంఘ నాయకులు



పుష్పాంజలి,సమర్పించి సంతాపం తెలియ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉద్యోగ జీవితాన్ని అంకిత భావంతో,విశ్రాంత జీవితాన్ని సేవా భావంతో గడిపిన నిస్వార్థ వ్యక్తిగా ఉమామహేశ్వరరావు పలువురికి ఆదర్శంగా నిలిచారని,సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ పేర్కొన్నారు.ఈ సంతాప కార్యక్రమంలో సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సాంబశివరెడ్డి,ఏయస్.ప్రకాశరావు,బొడెపుడి బాబు,వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, జివి.రమణ,దొడ్డా కృష్ణయ్య,నారాయణ రెడ్డి,మధుసూదన రాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ మృతికి చైర్మన్ సంతాపం

సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి:

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న,జూనియర్ అసిస్టెంట్ తోట




గణేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందినారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో చక్కగా నిర్వహించేవాడని,అలాంటి వ్యక్తి మృతి చెందటం బాధాకరం అని సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు,కౌన్సిలర్లు నరకళ్ళ శ్రీనివాసరావు, చాంద్ పాషా,పర్వతనేని వేణు,మున్సిపల్ కార్యాలయం ఉద్యోగులు ఉన్నారు.

## వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు

సత్తుపల్లి డిసెంబర్22 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో, ప్రముఖ ప్రవచనకర్త, ఉపన్యాసరత్న, శ్రీమాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా సాగినాయి.7వ రోజు కార్యక్రమంలో దదిమదన మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు క్షీరసాగర మధనం ఎంత కష్టమో,గోపికలు శ్రీకృష్ణుడి కోసం పెరుగుని



చిలకడం, అలాగే ఉండేదని, ఎందుకంటే కృష్ణ అనుగ్రహంతో పాడి అంత సమృద్ధిగా ఉండి,కల్తీ లేనటువంటి పాలు పెరుగు విరివిగా కృష్ణ అనుగ్రహంతో లభించినదని, అందుకని వారు పెరుగు తినటం కూడా కష్టంగా ఉండేదని, ఈ ఝునురుమాస వ్రతం ఎక్కడ జరుగుతుందో,అక్కడ పాడిపంటలకు గాని, ఆయురారోగ్యాలతో లోటు ఉండదని, ధనుర్మాస వ్రతం మహత్యం ఎలా ఉంటుందంటే వివాహం కాన టువంటి వాళ్లకి వివాహం అయ్యేటట్లు,అతివృష్టి లేకుండా అనావృష్టి లేకుండా, ప్రజల సుఖసంతోషాలతో ఉండేటట్లు, ధనుర్మాస వ్రతం జరిగే చోట,ఇలాంటి చక్కని ఫలితాలు కలుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మంజు భాషని,ఒగ్గు పుష్పావతి, నాగేంద్రమ్మ,లక్ష్మి,సావిత్రి, ప్రేమలత,మాధవి,కాసర్ల సావిత్రి,ఉమామహేశ్వరి, శ్రీను,స్వామి,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి వర్దంతి వేడుకలు

ఇల్లందు, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయంలో ఆదివారం గడ్డం వెంకటస్వామి వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి ఏరియా జియం వీసం కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి చురుకైన ట్రేడ్ యూనియన్ వాదని, 1961 నుండి 1964 వరకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించారన్నారు. వెంకటస్వామి ఆ కాలంలోనే బిఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీని పబ్లిక్ ఎడ్యుకేషన్ సొసైటీ గా మార్చారని, నేషనల్ హట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా సుమారు 75 వేల గుడిసె వాసులకు వసతి కల్పించారని పేర్కొన్నారు. తద్వారా వారిని గుడిసెల వెంకటస్వామి అని బిరుదును



సంపాదించారని తెలిపారు. అదేవిధంగా వెంకటస్వామి కేంద్ర మంత్రిగా, కార్మిక, పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా, జౌలి, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని, సింగరేణికి కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సింగరేణి ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేశారులని కొనియాడారు. పెన్షన్ స్కీం అమలు చేయడం చేయడానికి కృషి చేశారని, 2004 సంవత్సరంలో సింగరేణి బిఐఎఫ్ఆర్ నుండి బయటికి తీసుకురావడానికి సంస్థకు ఉన్న అప్పులను రద్దు చేయడానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డీజియం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (సివిల్) రవి కుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి : అఖిలపక్షం డిమాండ్

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని షాకు భారత రాజ్యాంగం అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చెప్పిన ఇష్టం ఉండదని అందుకే అంబేద్కర్ను అవమాన పరుస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని దీని ప్రజలంతా




డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ భారత ప్రజలకు దళిత గిరిజన బహుజన పేద మహిళ నా హక్కుల కోసం నిరంతరం పోరాడి వారికి అండగా నిలిచిన మహనీయుని అవమానపరచడం అంటే భారత ప్రజలను అవమానపరిచినట్టేనని అన్నారు. మనువాద భావజాలంతో కళ్ళు మూసుకుపోయిన అమిత్ గమనించి తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ నుండి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీల నరసింహారావు మందా సైదులు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ మాజీ పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా వేణు రంగా హనుమంతరావు అద్దంకి రవి కర్నాటి రామారావు అద్దంకి రవి ధారా బాలరాజు చిట్టిబాబు నిడమనూరు వంశీ సిపిఐ నాయకులు ఓట్ల కొండలరావు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ చావా వెంకటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

ఇల్లందు, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉత్తమ ఉద్యోగులను ఆదివారం వీసం కృష్ణయ్య ఎంపిక చేశారు. ఉత్తమ అధికారిగా పర్సనల్ అధికారి సాయి స్వరూప్, జెకె ఓపెన్ కాస్ట్ నుంచి డిప్యూటీ మేనేజర్ వి. కిషన్, ఫిట్టర్ జి. సత్యరాజు, కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి జనరల్ మజ్దూర్ కనకరాజు లను ఎంపిక చేసినట్టు తెలిపారు.









అదేవిధంగా ఉత్తమ గృహాలంకరణ విజేతలు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, కరుణ శంకర్, సల్మాన్ విజయ రాజ్, శ్రీనివాసరెడ్డి, వెల్ బేబీ షో విజేతలు బేబీ కింగ్ యల్. అమన్ సాయి, బేబీ క్వీన్ యాన్ సామాన్య, ప్రిన్స్-2 కే.శ్రీయన్ష్, ప్రిన్సెస్-1 పి.నందిశ, ప్రిన్సెస్-2 కే.మాన్విత లు విజయం సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని సింగరేణి దినోత్సవం రోజు సన్మానించడం జరుగుతుందన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని కెఓసి ప్రాజెక్ట్ అధికారి, గోవిందా రావు, జెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎ. కృష్ణమోహన్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు లు శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి ):

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహారణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## ఘనంగా పివి రావు వర్ధంతి

భద్రాచలం టౌన్, డిసెంబర్ 22(ప్రజజ్యోతి ):

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు 19వ వర్ధంతి ఆదివారం భద్రాచలం భూపతి రావు కాలనీ నందు మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



కావాలనే స్వర్గీయ పివి రావు మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడని,పివి రావు ఐ ఎ యస్ క్యాడర్ కూడా లెక్క చేయకుండా మాలల హక్కుల కోసం ఎంతో కష్టపడి సుప్రీంకోర్టులో వేసిన వర్గీకరణ కేసు 2004లో కొట్టేయించిన ఘనత పివి రావు దక్కిందని అన్నారు. నారా చంద్రబాబు లాంటి దుర్మార్గుడు ఈ దేశంలో ఉండకూడదని దళితుల మధ్య ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ప్రయత్నాలు చేస్తాడని, చంద్రబాబు నాయుడుకి రాజకీయ భవిష్యత్తు లేకుండా మాలలు చేస్తారని పివి రావు వర్ధంతి, జయంతి కార్యకమాలు అన్ని రాష్ట్రాల్లో జరుపుకుంటామని ఈ సందర్భంగా దాసరి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, గంగారావు,రమేష్ ఝాన్సీ,సరూప,సంకీర్తన గంగమ్మ శ్రీను, కందుల పాపయ్య, చిట్టి బాబు,వరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆ ఇంటికి వెళ్లితే “అన్నం పెట్టి - బట్టలు ఇస్తారు

## చేసిన పుణ్యం, వూరికే పోదు మిత్రమా

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

అలనాడు గాంధీ మహాత్ముడు హరిజనద్దోరణ కార్యక్రమంలో భాగంగా మానవ సేవ నిమిత్తం సర్వోదయం పేరుతో ఆశ్రమాలు నిత్యఅన్నదాన గృహాలు ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి బియ్యం ధాన్యం సేకరించి పేద పిల్లల కు చేయూత నిచ్చారు. అదే విధంగా పూట కూళ్లు (ఒక పూట భోజనం పెట్టటం )సత్రా లు ఏర్పాటు చేసి ధనవంతుల చేత భోజనం తయారు చేయించి పెట్టించి పుణ్యం కట్టుకున్నారు. అని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుద పోరాటయోధుడు సిరిపురం స్వర్గీయ వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి (పాపిరెడ్డి ) స్ఫూర్తి తో గాందే యా మార్గం లో నడవాలి అని.... ఆ రోజుల్లో మాకు ముక్తా పదంగా చెపుతూ. మమ్మల్ని సంఘసేవలో బాగ స్వాములు చేసినారు. అదే స్ఫూర్తితో ప్రముఖ సంఘ సేవకుడు (మధిర ఆశ




మిత్ర )ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఇలాంటి ధర్మకార్యక్రమం ప్రతి ఒక్కరు చేయాలి అని సమాజహితం కోసం పునాధులు వేస్తున్నారు. అందుకే మధిర ప్రభుత్వ హాస్పిటల్ వెనుక వున్న తన గృహము వద్ద హాస్పిటల్ కు వచ్చి తన జబ్బుకు తగ్గ మందులు తీసుకోని , మధ్యాహ్నం, సాయంత్రం కొండయ్య గృహానికి వచ్చి భోజనం గాని బట్టలు గాని ఇవ్వండి అని అడుగుతారు కొందరు పేషెంట్ లు. అదే విధంగా బహు దూరపు బాట సారులు గా యాచక వృత్తి చేపడుతూ కొండయ్య గృహ ప్రాంగణం వద్ద కు రాగానే వారిని మర్యాదగా చెరదీసి తను వండుకున్న అన్నముతో వారికి కడుపు నింపి వారికీ సరిపడా దుస్తులు ఇవ్వటం మానవ ధర్మం గా పెట్టుకున్నారు కొండయ్య. ఇలాంటి సేవా చేయటానికి పెద్దలు మధిర ప్రాంత దయార్ధ హృదయులు దాన కర్ణులు మానవ సేవే మాధవ సేవగా భావించే ఉదార స్వభావం గల వారు అందించే సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కొండ య్య వివరించారు.పైన ఉన్న వ్యక్తులు ఒకరు మహబూబ్ నాగర్ నుండి వలస వచ్చిన వ్యక్తి పక్ష వాతం తో బాధ పడుతూ యాచన చేస్తూ మా ఇంటికి రాగ అతనికి , ఎన్టీఆర్ జిల్లా నుండి హాస్పిటల్ కూ వచ్చిన దీర్ఘ కాలి క అనారోగ్య బాధితురాలికి భోజనం బట్టలు సమృద్ధి గా ఇచ్చి పంపినారు. ఇలాంటి వారు ఎందరో వచ్చి వెళుతుంటారు కనుక ఎవరైనా ఇలాంటి వారికి సహాయం చేయాలి అనిపిస్తే నాకు కాల్ చేయవలిసినదిగా కొండయ్య వివరించినారు. నా సేవా సహాయం కార్యక్రమంనకు సహకరిస్తున్న ప్రతిఒక దయార్ధ హృదయ లుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు కొండ య్య వివరించినారు.

